Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 148
పేజీలు - 8 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

ఆదివారం 03, డిసెంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## అధికార దుర్వినియోగం జరక్కుండా చూడండి



3లో..

# కౌంటింగ్‌కు..కౌండ్‌డౌన్

- కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రత
- 8గంటలకు కౌంటింగ్ ప్రారంభం
- 10కల్లా తొలి ఫలితం వెలువడే ఛాన్స్
- భారీగా భద్రాతా ఏర్పాట్లు చేసిన ఇసి



**హైదరాబాద్,డిసెంబర్2 :** తెలంగాణ వ్యాప్తంగా నేడు జరిగే కౌంటింగ్‌కు భారీగా ఏర్పాట్లు చేశారు. ఫలితాలను ఎప్పటికప్పుడు ప్రకటించేలా విస్తృతంగా ఏర్పాట్లు జరిగాయి. ఎన్నికల సంఘం ఆదేశాలతో పోలీసులు భారీగా మొహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జర్కుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. 49 కౌంటింగ్ కేంద్రాల్లో భారీ భద్రత చోటు చేసుకుంది. 119 నియోజకవర్గాల వారిగా కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 10గంటల కల్లా తొలి ఫలితం వచ్చేస్తుందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. కౌంటింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. మరోవైపు తెలంగాణ ఎన్నికల ఫలితాలపై రాష్ట్ర ప్రజలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో తెలుసుకోవాలని ఆతృత పడుతున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ నిర్వహించనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో 29 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసుల ఆంక్షలు, 144 సెక్షన్ అమలు చేశారు. కౌంటింగ్ సందర్భంగా రోడ్లపై ర్యాలీలు, టపాసులు కాల్చడం, ఊరేగింపులపై నిషేధం విధించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా నేడు మద్యం దుకాణాలు బంద్ చేశారు. ఉదయం 5గంటలకే కౌంటింగ్ కేంద్రాలకు అధికారులు, సిబ్బంది చేరుకోనున్నారు. లెక్కింపునకు ముందు గంటపాటు ఉద్యోగులకు దిశ నిర్దేశర చేయడం జరిగింది. ఆర్వో ధృవీకరించిన తర్వాత 20 నిమిషాల్లో ఒక్కో రౌండ్ ఫలితం వెలువడనుంది. వేగంగా ఫలితాలు ఇచ్చేందుకు ప్రత్యేక సాఫ్ట్ వేర్ ఏర్పాటు చేయడం జరిగింది. స్ట్రాంగ్ రూముల వద్ద 40 కేంద్ర కంపెనీల బలగాలతో భద్రత పెంపొందించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,290 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. మొత్తం 1766 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆదివారం ఉదయం 8గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభకానుండగా... ఫలితాల కోసం ఏర్పాట్లు కూడా జరిగాయి. గురువారం రాత్రే ఈవీఎంలను పార్టీ ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంరూంలకు తరలించారు. ఈవీఎంలు భద్రపరిచిన గదుల దగ్గరకు ఎవరినీ అనుమతించడం లేదు. స్టాం÷-రగ్ రూంల దగ్గర సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంది. డీసీపీ స్థాయి అధికారి ఇద్దరు సీఐలు, నలుగులు ఎస్ఐలతో పాటు కేంద్ర బలగాలు స్టాం÷-రగ్ రూముల దగ్గర పహారా కాస్తున్నాయి. మొత్తం 40 కంపెనీల కేంద్ర బలగాలు ఈవీఎంల దగ్గర బందోబస్తు విధుల్లో ఉంచారు. ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభమయ్యే వరకు రాష్ట్రంలో 144 సెక్షన్ అమల్లోనే ఉంటుంది. తెలంగాణ ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బంధీ ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 49 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో హైదరాబాద్ నగరంలో అత్యధికంగా 14 లెక్కింపు కేంద్రాలు పెట్టారు. ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో చేపడుతున్నారు. మిగిలిన 13 నియోజకవర్గాలకు విడిగా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అలాగే... రంగారెడ్డి జిల్లాలో నాలుగు, మిగిలిన జిల్లాల్లో ఒక్కొటి చొప్పున ఓట్ల లెక్కింపు కేంద్రాలను సిద్ధం చేశారు అధికారులు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ కోసం మొత్తం 17వందల 66 టేబుల్స్ ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో 500 పోలింగ్ కేంద్రాల కంటే ఎక్కువగా ఉన్న ఆరు నియోజకవర్గాల్లో 28 టేబుల్స్, మిగిలిన నియోజకవర్గాల్లో 14 చొప్పున ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద నలుగురు ఎన్నికల సిబ్బంది ఉండనున్నారు. ఒక్కో టేబుల్ దగ్గర మైక్రో అబ్జర్వర్, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, ఇద్దరు అసిస్టెంట్లను

# సాగర్ జలవివాదాల పరిష్కారనికి చర్యలు



### 6న ఇరు రాష్ట్రాల అధికారులతో జలశక్తిశాఖ చర్చలు

న్యూఢిల్లీ,డిసెంబర్2 : తెలుగు రాష్ట్రాలమధ్య నెలకొన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు జలాల వివాదాన్ని పరిష్కరించేందుకు కేంద్ర జల శక్తిశాఖ సిద్ధమైంది. ఇందులో భాగంగా డిసెంబర్ 6 న నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సిఎస్ లు, ఇతర అధికారులతో కేంద్ర జల శక్తిశాఖ వీడియో కన్ఫరెన్స్ నిర్వహించనుంది. కృష్ణా జలాల పంపకంపై నెలకొన్న వివాదానికి పరిష్కారించడంతోపాటు.. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కృష్ణానది నీటి యాజమాన్య బోర్డు ద్వారా నిర్వహణ అంశాలపై చర్చించనుంది. ఈ అంశాలపై డిసెంబర్ 2వ తేదీ శనివారం ఉదయం కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ నేతృత్వంలో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. అయితే, ఈరోజు సమావేశానికి హాజరు కాలేనని.. 5వ తేదీకి సమావేశాన్ని మార్చాలని తెలంగాణ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కోరారు. దీంతో ఇరు రాష్ట్రాల అధికారులతో ఈనెల 6 వ తేదీన కేంద్ర జల శక్తిశాఖ వీడియో సమావేశం నిర్వహించనుంది.అప్పటివరకు సమస్య పరిష్కారం అయ్యే వరకూ ఇరు రాష్ట్రాలు పూర్తి సంయవనం పాటించాలని దేబశ్రీ ముఖర్జీ చెప్పారు. అలాగే, నీటి విడుదలకు సంబంధించి ఏపీ ఇచ్చిన ఇండెంటుపై ఈనెల 4వ తేదీ సోమవారం కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం కానుందని.. ఆ తర్వాత నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవాలని దేబశ్రీ ముఖర్జీ, కేఆర్ఎంబి ఛైర్మన్ శివనందన్ ను ఆదేశించారు. అప్పటి వరకూ నాగార్జున సాగర్ కుడి కాలువ నుండి నీటి విడుదలను ఆపాలని కేంద్ర జలశాఖ కోరింది. ఈనెల 6 వ తేదీన అన్ని అంశాలపై చర్చించి వివాదం పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈవీడియో సమావేశంలో విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి పాల్గొన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద నెలకొన్న పరిస్థితులను సిఎస్ వివరించారు. విభజన చట్టంలో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణ వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర తాగునీటి అవసరాలకు నీరు విడుదలకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. 6వ తేదీన జరిగే సమావేశంలో అన్ని అంశాలను ప్రస్తావిస్తామని ఏపీ సిఎస్ జవహర్ రెడ్డి చెప్పారు.

# రాష్ట్రానికి సేవచేసే భాగ్యం కలగాలి

**దుర్గమ్మను ఇదే కోరుకున్నట్లు బాబు వెల్లడి**

**10నుంచి చంద్రబాబు జిల్లాల యాత్రలకు షెడ్యూల్**

**విజయవాడ,డిసెంబర్2 : తెలుగు ప్రజలకు మరోసారి సేవ చేసే, రాష్ట్రానికి పూర్వ వైభవం తెచ్చే శక్తిని ప్రసాదించాలని కనకదుర్గమ్మను వేడుకున్నట్లు టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు. శనివారం ఆయన సతీసమేతంగా ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నారు. తొలుత వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితుల వేద ఆశీర్వచనం అనంతరం, అమ్మవారి ప్రసాదం, చిత్రపటం అందించారు. బెజవాడ దుర్గమ్మ శక్తి స్వరూపిణి అని, సమాజాన్ని రక్షించి దుష్టుల్ని శిక్షించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు.**

మిగతా 3లో..

# కాంగ్రెస్ శ్రేణుల్లో ఫుల్ జోష్

- రంగంలోకి దిగిన కర్నాటక డిప్యూటి డికె
- తమ ఎమ్మెల్యేలను ట్రాప్ చేసే పనిలో కెసిఆర్
- సంచలన ఆరోపణలు చేసిన శివకుమార్



**బెంగళూరు,డిసెంబర్2 :** 3న ఆదివారం తెలంగాణ ఎన్నికల ఫలితాలువెలువడనున్న నేపథ్యంలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కాంగ్రెస్ కు అనుకూలంగా రావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఫుల్ జోష్ కనిపిస్తోంది. ఈ క్రమంలో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ సునాయాసంగా అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ అభ్యర్థులను ట్రాప్ చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. మా పార్టీ అభ్యర్థులే ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు. అయితే, గెలిచిన వారిని క్యాంపులకు తరలించే అవసరం రాదని డీకే తెలిపారు. మరోవైపు ఆదివారం తెలంగాణ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం అప్రమత్తమైంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు హస్తం వైపే మొగ్గు చూపిన నేపథ్యంలో తాజా పరిస్థితులపై అలర్ట్ అయ్యింది. గెలిచిన తమ ఎమ్మెల్యేలు చేజారిపోకుండా చర్యలు చేపట్టింది. కొన్ని సంస్థలు హంగ్ వస్తుందని అంచనా వేయగా, ఫలితం అలా వచ్చినా ఏం చేయాలనే దానిపై దృష్టి సారించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ లో ట్రబుల్ షూటర్ గా పేరొందిన కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ను రంగంలోకి దించింది. తెలంగాణ ఎన్నికల ఫలితాల పర్యవేక్షణ బాధ్యతలను ఆయనకు అప్పగించింది. దీంతో శనివారం సాయంత్రం డీకే హైదరాబాద్ రానున్నారు. 2 రోజుల పాటు ఆయన ఇక్కడే ఉండనున్నట్లు తెలుస్తోంది. గెలిచిన ఎమ్మెల్యేలను ఎక్కడికి తరలించబోమని, ఆ అవసరం రాదని ఇప్పటికే డీకే స్పష్టం చేశారు. గెలుపు అవకాశాలున్న నేతలకు ఆయన ఫోన్ చేసినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేలు ప్రలోభాలకు గురి కాకుండా చూసుకునే బాధ్యతను డీకే తీసుకున్నట్లు సమాచారం. డీకే శివకుమార్.. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి, అక్కడ రాజకీయ సంక్షోభాన్ని పరిష్కరించేలా కీలక పాత్ర పోషించారు. ఎన్నికల్లో నెగ్గిన అభ్యర్థులు చేజారిపోకుండా అందరినీ ఏకతాటిపై ఉంచడంలో ఎక్స్ పర్ట్ అయిన ఈయన పాలిటిక్స్ లో ట్రబుల్ షూటర్ గా పేరొందారు. ఇప్పుడు తెలంగాణ ఎన్నికల ఫలితాల వేళ ఆయన సేవలను మరోసారి

# కేసీఆర్‌కు వైఎస్ షర్మిల వెరైటీ గిఫ్ట్..

తెలంగాణలో ఆదివారం ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. గెలుపు తమదే అంటే తమదే అంటూ అన్ని పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలారెడ్డి వెరైటీ గిఫ్ట్ పంపించారు. బైబై కేసీఆర్ అంటూ కేసీఆర్‌కు సూట్ కేసును గిఫ్ట్‌గా పంపించారు. సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. బైబై కేసీఆర్..కేసీఆర్ సూట్ కేసు పట్టుకుని సర్దుకునే టైం వచ్చింది. కేసీఆర్ గారు ప్యాక్ అప్ చేసుకోండి. బైబై కేసీఆర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాలనకు ఎండ్ కార్డ్ పడబోతుందన్నారు.

మిగతా 2లో..



## ప్రజానాడి




# ఉత్తర తెలంగాణ మహిళలు పోలింగ్ లో మహారాణులు

- మహిళల పోలింగ్ శాతం 81.26%.
- పురుషులతో పోలిస్తే 8% ఎక్కువగా మహిళా పోలింగ్ నమోదు
- బాల్కొండలో 86.29% అత్యధికంగా మహిళా ఓటర్లు పోలింగ్ నమోదు
- నిజామాబాద్(అర్బన్)లో 61.26% అత్యల్పంగా మహిళా ఓటర్లు పోలింగ్ నమోదు.
- పెరిగిన 8% మహిళా ఓట్లు తిరిగి అధికార పార్టీ తన సంక్షేమ పథకాలకు పట్టం కట్టునా ???
- ప్రతిపక్ష పార్టీల హామీలకు పట్టం కట్టునా ???
- అనేది నేటి ఫలితాలతో తెలిపోనున్నది....

(సిరిసిల్ల. రాజా విక్రాంత్ శర్మ)

**ఉత్తర తెలంగాణ ఎన్నికలపై అధ్యయన నివేదిక - 2023**

| | మొత్తం ఓట్లు | శాతం | పోలైన ఓట్లు | శాతం | % మొత్తం ఓట్లు (%) పోల్ అయిన ఓట్లు |
|---|---|---|---|---|---|
| పురుషులు | 3663714 | 50.42% | 2684550 | 47.86% | 73.27% |
| స్త్రీలు | 3599326 | 49.53% | 2925043 | 52.14% | 81.27% |
| ఇతరులు | 3447 | 0.05% | 149 | 0.003% | 4.32% |
| మొత్తం | 7266487 | 100.00% | 5609742 | 100% | 77.20% |




హైదరాబాద్ డిసెంబర్ 02 (ప్రజా మంటలు) : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తర తెలంగాణ మహిళలు పార్టీల విజయాన్ని నిర్ణయించే మహారాణులుగా మహిళా వోటర్లు ఉన్నారు. ఉత్తర తెలంగాణలో మొత్తం ఓటర్లు 7266487 ఉండగా 49.53% భాగస్వామ్యం తో 3599326 మహిళా ఓటర్లు ఉన్నారు. అందులో పోలింగ్ మొత్తంగా 5609742 (77.2%) ఓటర్లు తమ ఓటును ఉపయోగించుకోగా అందులో 52.14% గా అంటే 2915043 తో మహిళలు (81.26%) భాగస్వామ్యంతో దాదాపు 4.29% ఎక్కువగా నమోదు హర్షణీయం. అంటే మహిళా ఓటర్లు 1% పురుషుల

# తెలంగాణలో నేడు ఎన్నికల ఫలితాలు

## రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల మూసివేత

**హైదరాబాద్,డిసెంబర్2 :** తెలంగాణ ఎన్నికల ఫలితాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఆదివార ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రారంభం కానుండగా 10 గంటలకల్లా తొలి ఫలితం రానుంది. మరికొన్ని గంటల్లో అభ్యర్థుల భవితవ్యం తేలిపోనుంది. 119 నియోజకవర్గాల్లో ఓటర్ల తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంది. ఈసారి బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొడుతుందా.. లేదంటే చెయ్యి పార్టీ అధికారాన్ని హస్తం గతం చేసుకుంటుందో తేలిపోనుంది. ఫలితాలపై నేతల్లో.. ప్రజల్లో నరాలు తెగే ఉత్కంఠ సాగుతోంది. ఇంకోవైపు బెట్టింగ్‌లు కూడా పెద్ద ఎత్తున నడుస్తున్నాయి. ఈ క్రమంలో మందు పార్టీల కోసం ఏర్పాట్లు సాగుతు న్నాయి. అయితే మద్యం దుకాణాల మూసివేతకు ఇసి ఆదేశాలు ఇచ్చింది. ఆదివారం షాపులు మూపతడనున్నారు. ఇక ఆదివారం ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రం వ్యాప్తంగా మందు షాపులు మూసివేయాలని పోలీస్ శాఖ ఆదేశించింది. ఈ మేరకు వైన్ షాపు యజమానులకు నోటీసులు జారీ చేసారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే భాగ్యనగరంలో వైన్ షాపులు మూసివేయాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్యా ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ర్యాలీల్లో ఉద్రిక్తతలు చోటుచేసుకుండా చర్యలు చేపట్టారు. మద్యం షాపులతో పాటు, బార్లు కూడా మూతపడనున్నాయి.

# తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం

**ఎగ్జిట్ పోల్స్ కాదు..ఎగ్జాకట్ పోల్స్ వేరు**

**ఫలితాలు బిఆర్ఎస్‌కు అనుకూలంగా ఉంటాయి**

**మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు కెసిఆర్‌దే**

**మీడియా సమావేశంలో స్పీకర్ పోచారం**



**కామారెడ్డి,డిసెంబర్2 :** తెలంగాణ రాష్ట్రంలో హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ కాబోతున్నారని బాన్సువాడ బీఆర్ఎస్ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మరోమారు అధికారం బిఆర్ఎస్‌దే అన్నారు. ఎగ్జిట్ పోల్స్ తప్పు అని రుజువు కాబోతున్నదని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... మేము గెలుస్తున్నం. ఎగ్జిట్ పల్స్ వేరు, ఎగ్జాక్ట్ పోల్స్ వేరు. కొన్ని ఎగ్జిట్‌పోల్స్ సంస్థలు పార్టీలతో సంబంధాలు ఉన్నాయి. వారికి అనుకూలంగా ఇస్తున్నారు. పోలింగ్ పూర్తి కాకముందే ఎలా ఎగ్జిట్ పోల్స్ ఇస్తారు. లక్షలాది మంది మనసులో కేసీఆర్ ఉన్నాడు. కర్ణాటక నుండి డబ్బులు పంచినం, గెలుస్తున్నం అని కాంగ్రెస్ పార్టీ అనుకుంటుంది. సైలెంట్ ఓట్లు కేసీఆర్‌కు పడ్డాయి... బీఆర్ఎస్‌కు 70 నుండి 75 సీట్లు వస్తాయి. మాస్ ఓటర్.. క్లాస్ ఓటర్ వేరు. క్లాస్ ఓటర్ బీఆర్ఎస్ వైపు ఉన్నారని పోచారం శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. కెసిఆర్‌కు ప్రజల్లో ఆదరణ ఉందని, ఆయన చేసిన పనులే గెలుపునకు దోహదం చేస్తున్నాయని అన్నారు. గతంలో కరెంట్, నీళ్ళ లేక ఎన్నో బాధలు పడ్డామని, ఇప్పుడా బాధలు లేవని, ఇవన్నీ ప్రజల ముందున్న పనులని అన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తే మనం ఇంకా చాలా బాగా ఉండే వాళ్ళమని అన్నారు. తెలంగాణ రాకముందు మంచి నీళ్ళ కోసం బాధ పడ్డామని, ఇప్పుడు మిషన్ భగీరథతో ఆ సమస్య లేకుండా నీళ్ళ సరఫరా చేస్తున్నామని చెప్పారు. మంచీ.. చెడును చూసి.. ఆలోచించి ఓటేసారని నమ్ముతున్నామని అవే సానుకూల ఫలితాలకు దోహదం చేస్తాయని అన్నారు. మూడు రాష్ట్రాల సంగమ ప్రాంతమిదని, మహారాష్ట్రలో పెద్ద మొత్తంలో ఆదాయం ఉన్నప్పటికీ సంక్షేమం లేదని, కర్ణాటకలో సరిగా కరెంట్ ఇవ్వడంలేదని స్పీకర్ ఆరోపించారు. కర్ణాటకలో కేవలం 5 గంటల కరెంట్‌కే గొప్ప అంటున్నారని, తెలంగాణలో 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్పారు. రైతు బంధు దుబారా అంటున్న వారు నిజాలు తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ నేతలు ఈసీకి ఫిర్యాదు చేయడంతో రైతు బంధు ఆపామని, ఎన్నికలు అవ్వగానే అకౌంట్లలో వేస్తామని కేసీఆర్ అన్నారు. దళిత బంధు పథకంను భారత దేశంలో బీఆర్ఎస్ పార్టీ తీసుకొచ్చిందని, దఫాలుగా అందరికీ అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ తలసరి ఆదాయం 3 లక్షల 18 వేలతో దేశంలో అభివృద్ధిలో ముందున్నామన్నారు. తెలంగాణ తలసరి విద్యుత్ వినియోగం 22 వందల యూనిట్లతో దేశంలోనే నెంబర్ వన్‌లో ఉన్నామని వ్యాఖ్యానించారు. ఇవన్నీ సానుకూల అంశాలని, వీటి ఆధారంగానే ఓటు వేశారని, అందుకే గెలుపు బిఆర్ఎస్ పక్షం కాబోతున్నదని స్పీకర్ అన్నారు.

# గ్రేటర్‌పై బిజెపి భారీ ఆశలు

**కనీసం 6 సీట్లు గెలుస్తామన్న ధీమా**

**మొత్తంగా 20కి తగ్గవని అంటున్న నేతలు**



**హైదరాబాద్,డిసెంబర్2 :** నేడు ఫలితాలు వెలువడనున్న తరుణంలో అసెంబ్లీలో స్థానాలపై బిజెపి భారీగానే ఆశలు పెట్టుకుంది. కనీసం 20 సీట్లకు తగ్గక పోవచ్చని నమ్మకంగా చెబుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని, బిసి సిఎం అవుతాడని చెప్పినా.. 20 మాత్రం వస్తాయని అంటున్నారు. ప్రధానంగా హైదరాబాద్‌పై భారీగా ఆశలు పెట్టుకున్నారు. మొత్తంగా ఆదివారం ఇవిఎంలు లెక్కిస్తో ఎన్ని వస్తాయో తెలియగలదు. పోలింగ్ అనంతరం ఓటింగ్ సరళిని బట్టి గ్రేటర్‌లో ఆరు స్థానాలపై బీజేపీ అగ్రనేతలు ఆశలు పెట్టుకున్నారు. త్రిముఖ పోటీలో తమ అభ్యర్థులదే పై చేయి అవుతుందని అంచనా వేస్తున్నారు.బీజేపీకి హైదరాబాద్ ప్రతిష్ఠాత్మకం. 2014లో ఐదు స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. 2018లో ఒకే స్థానంతో బీజేపీ సరిపెట్టుకుంది. ప్రస్తుతం కౌంటింగ్ ప్రారంభం కానుండడంతో ఫలితాలపై ఆ పార్టీ నేతలు లెక్కల్లో మునిగిపోయారు. ఈ ఫలితాల ప్రభావం పార్లమెంట్ ఎన్నికలపై ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు. గోషామహల్ నుంచి రాజాసింగ్, రాజేంద్రనగర్ నుంచి తోకల శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్వరం నుంచి అందెల శ్రీరాములు యాదవ్, అంబర్‌పేట నుంచి కృష్ణాయాదవ్, శేరిలింగంపల్లి నుంచి రవికుమార్ యాదవ్, కుత్బుల్లాపూర్ నుంచి కూన శ్రీశైలంగౌడ్ విజయం సాధిస్తారని బీజేపీ నేతలు చెబుతున్నారు. ఒకవేళ ఇందులో ప్రతికూల ఫలితం వచ్చినా గ్రేటర్‌లోని మిగతా ప్రాంతాల్లో విజయం వరిస్తుందని ధీమాగా ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు, ఓటింగ్ సరళి, త్రిముఖ పోటీ తమకు కలిసొస్తుందని పలువురు అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్‌లోని కొన్ని నియోజకవర్గాల్లో రెండో స్థానంలో ఉంటామని, లేకపోతే అక్కడ గెలిచినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఖైరతాబాద్, కంటోన్మెంట్, మలక్‌పేట, ఉప్పల్, ఎల్బీనగర్, యాకుత్‌పురా నియోజక వర్గాల్లో పార్టీ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారని, ఇక్కడ రెండో స్థానంలో నిలిచే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. ఇందులోని ఒకటి, రెండు స్థానాల్లో గ్టటెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. యాకుత్‌పురాలో ఈ సారి పోలింగ్ శాతం తగ్గిందని, ఇది ప్రత్యర్థులకు మైనస్ అయి తమకు లాభిస్తుందని భావిస్తున్నారు. అయితే ఎన్ని సీట్లు వస్తాయన్నది ఆదివారం నాటి ఫలితాలను బట్టి తేలనుంది.

# తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త

## డీఏ చెల్లింపునకు ఇసి అనుమతి

**హైదరాబాద్,డిసెంబర్2 :** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త. డీఏ చెల్లించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు పెండింగ్ లో ఉన్నాయి. అయితే ఒక డీఏ విడుదలకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఈసీని కోరింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం, ఈసీ మధ్య చర్చలు జరిగాయి. డీఏ చెల్లింపు ఆలస్యమైందని చెప్పగా ఒక డీఏ విడుదలకు ఎలాంటి అభ్యంతరం లేదని ఈసీ చెప్పడంతో ప్రభుత్వ ఉద్యోగులకు త్వరలో ఒక డీఏ చెల్లించనున్నారు. గతంలో డీఏల చెల్లింపు విధానంపై ఈసీ ఆరా తీసింది. ఎన్నికల సమయంలో ఇప్పుడెందుకు డీఏ ఇవ్వాలనుకుంటున్నారని సైతం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈసీ ప్రశ్నించింది. ఉద్యోగులకు మూడు డీఏలు పెండింగ్ లో ఉన్నాయని, అనుమతి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ఈసీకి విజ్ఞప్తి చేసింది. తాజాగా రాష్ట్రంలో ఎన్నికలు ముగియడంతో ఒక డీఏ విడుదల చేయవచ్చునని, అందుకు అభ్యంతరం లేదని స్పష్టం చేసింది. ఉద్యోగ సంఘాలు సైతం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా డీఏ కోసం ఈసీని కోరారు. దాంతో ఎట్టకేలకు ఒక డీఏ విడుదలకు అనుమతి ఇచ్చింది ఈసీ.

# అధికార దుర్వినియోగం జరక్కుండా చూడండి

- **నిధుల మళ్లింపు, అసైన్డ్ భూముల మార్పు జరుగుతోంది**
- **కెసిఆర్ అధికార దుర్వినయోగంపై కన్నేయండి**
- **సిఇవో వికాస్ రాజ్‌తో కాంగ్రెస్ నేతల భేటీ..వినతిపత్రం అందచేత**

**హైదరాబాద్,డిసెంబర్2 :** తెలంగాణ ఎన్నికల ఫలితాల వేళ రాష్ట్రంలో అధికారం దుర్వినియోగం కాకుండా చూడాలని కాంగ్రెస్ నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ను కోరారు. ఈ మేరకు శనివారం ఉదయం ఆయన్ను కలిసి వినతి పత్రం సమర్పించారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి , ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అంజన్ కుమార్ యాదవ్, ఇతర సీనియర్ నేతలు సీఈవోను కలిసిన వారిలో ఉన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఈసీ దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా 4 అంశాలపై ఫిర్యాదు చేశారు. ఈ నెల 4న జరగబోయే కేబినెట్ భేటీలో కేసీఆర్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా నిలువరించాలని ఈసీని కోరినట్లు తెలుస్తోంది. అలాగే, నిధుల విడుదలకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాలపైనా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. సీఈవోను కలిసిన అనంతరం కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిబంధనలు పాటించడం లేదని, ఆ పార్టీకి సంబంధించిన కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేయిస్తున్నారని కాంగ్రెస్ నేతలు సీఈవోకు ఫిర్యాదు చేశారు. 'రైతు బంధు నిధులను కాంట్రాక్టర్ల బిల్లులకు మళ్లిస్తున్నారు. సుమారు రూ.6 వేల కోట్లను తమకు నచ్చిన వారికి ఇచ్చేందుకు సర్కారు యత్నిస్తోంది. సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని భూముల్ని ధరణి పోర్టల్ లోకి మార్చేస్తున్నారు. అసైన్డ్ భూములు ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయకుండా చూడాలి. ఆ భూముల రికార్డులు మారకుండా చూడాలి.' అని ఈసీని కోరినట్లు చెప్పారు. ప్రభుత్వ లావాదేవీలపై నిఘా పెట్టాలని, 4 అంశాలపై వికాస్ రాజ్ కు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఎన్నికల ఫలితాల వేళ సోమవారం కేబినెట్ భేటీలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకోకుండా నిలువరించాలని ఈసీని కోరినట్లు ఉత్తమ్ తెలిపారు. 'ఎన్నికల ఫలితాల వేళ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకోకూడదు. ఆదివారం గెలుపు ధ్రువపత్రాలను మా చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు తీసుకుంటారు. ఈ మేరకు ఆదేశాలు ఇవ్వాలని సీఈవోను కోరాం.' అని చెప్పారు. సీఎం కేసీఆర్ కేబినెట్ భేటీ ఎందుకు ఏర్పాటు చేశారో తెలియదని, రాజీనామాలు సమర్పించేందుకే కేబినెట్ మీటింగ్ ఏర్పాటు చేసి ఉండొచ్చని పేర్కొన్నారు. సిఈవోతో భేటీ అనంతరం ఉత్తమ్ మాట్లాడుతూ.. రైతుబంధు నిధుల దారి మళ్లింపుపై ఢిల్లీలో సీఈసీ దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. నాలుగు అంశాలపై సీఈవో వికాస్‌రాజ్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రైతుబంధు నిధులను మళ్లిస్తున్నారని ఫిర్యాదు చేశామన్నారు. భూ రికార్డులు మారుస్తున్నట్టు తమకు సమాచారం ఉందన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ రికార్డులు మారుస్తున్నారన్నారు. ప్రభుత్వ లావాదేవీలపై నిఘా పెట్టాలని సీఈసీకి ఫిర్యాదు చేశామని ఉత్తమ్‌కుమార్ వెల్లడించారు.



# కేసీఆర్‌కు వైఎస్ షర్మిల వెరైటీ గిఫ్ట్..

**బైబై కేసీఆర్ అంటూ..సూట్‌కేసు**



**హైదరాబాద్,నవంబర్2 :** తెలంగాణలో ఆదివారం ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. గెలుపు తమదే అంటే తమదే అంటూ అన్ని పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలారెడ్డి వెరైటీ గిఫ్ట్ పంపించారు. బైబై కేసీఆర్ అంటూ కేసీఆర్‌కు సూట్ కేసును గిఫ్ట్‌గా పంపించారు. సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. బైబై కేసీఆర్..కేసీఆర్ సూట్ కేసు పట్టుకుని సర్దుకునే టైం వచ్చింది. కేసీఆర్ గారు ప్యాక్ అప్ చేసుకోండి. బైబై కేసీఆర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాలనకు ఎండ్ కార్డ్ పడబోతుందన్నారు. కేసీఆర్ ప్యాక్ అప్ చేసుకునే టైం వచ్చిందని... ఆయనకు ఒక గిఫ్ట్ ఇస్తున్నామని అన్నారు. కర్నాటక ఎన్నికల్లో 71 మంది పదివేల మెజార్టీతో గెలిచారు. పదివేల మెజార్టీ అయినా కూడా ముఖ్యం కాబట్టి.. తాము పోటీ చేసి ఒకవేల 5,000 ఓట్లు చీల్చినా తేడా వస్తుందని.. కేసీఆర్‌ను ఓడించాలని కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చామని అన్నారు. ఇన్నాళ్లు బీజేపీ, బీఆర్ఎస్ కలిసే ఉన్నారని తెలంగాణ ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. కేసీఆర్ అవినీతి మీద బీజేపీ ఒక్క యాక్షన్ కూడా తీసుకోలేదని విమర్శించారు. వీళ్లిద్దరు తోడుదొంగలు అయి కలిసే ఉన్నారని ఆరోపించారు.'కేసీఆర్‌కు మించిన కరప్ట్ పొలిటీషియన్ లేరని అమిత్ షా చెప్పారు. ఆయన ఏ స్కీం లు చేసినా అవినీతే అని మోదీ చెప్పారు... మీరు మీరు కలిసి లేకపోతే మేం ఎంక్వైరీ వేయాలని కోరినా ఒక్క యాక్షన్ కూడా ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటి కాకపోతే ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వకుండా ఉండాలన్నారు. దీన్ని రిఫరాండంగా తీసుకోవాలి తప్ప ఎమ్మెల్యేలను కొనుగోలు చేయొద్దని అన్నారు. 2014, 2018లో 45 మందిని కేసీఆర్ కొన్నారని.. కేసీఆర్ కొన్న ఎమ్మెల్యేలు 40, ఎమ్మెల్సీ 4, ఎంపీ 1 రిని కొన్నారని తెలిపారు. ఇది మళ్లీ రిపీట్ కాకూడదని.. బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి అధికారంలోకి వచ్చే విధంగా చేయకూడదని కేసీఆర్‌ను తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రెడిబిలిటీ ఉన్న వాళ్లు చాలా మంది ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం మారాలని.. ఎవరు ముఖ్యమంత్రికావాలన్నది కాంగ్రెస్ పార్టీ నిర్ణయిస్తుందని వైఎస్ షర్మిలారెడ్డి చెప్పుకొచ్చారు.

# నేడు ఎన్నికల ఫలితాలు

**పిసిసి చీఫ్ రేవంత్ ఇంటివద్ద భారీగా భద్రత**



**హైదరాబాద్,డిసెంబర్2 :** టీపీసీసీ అధినేత, మల్కాజ్‌గిరి ఎంపీ రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఇంటి వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. మెజార్టీ ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని తెలవడంతో రేవంత్‌రెడ్డి ఇంటి వద్ద పోలీసులు అధిక సంఖ్యలో మోహరించారు. గతంలో కంటే ఎక్కువగా పోలీసులను మోహరించారు. పోలింగ్ అంచనాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వస్తుండడంతో నాయకులు, కార్యకర్తలు రేవంత్‌రెడ్డి ఇంటికి భారీగా తరలివస్తున్నారు. కాంగ్రెస్ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే సీఎం అభ్యర్థి రేవంత్‌రెడ్డి అనే ప్రచారం జోరుగా జరుగుతోంది. దీంతో ఆయన నివాసానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉందని తెలియడంతో ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ఆధారంగా భద్రత పెంచినట్టు తెలుస్తోంది. మరోవైపు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శ్రమించిన, సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాంటూ రేవంత్‌రెడ్డి ఎక్స్‌లో ట్వీట్ చేశారు. గడచిన పదేళ్లుగా అడుగడుగునా అణచివేతలు, దాడులు, కేసులకు భయపడకుండా కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటంలో మీరంతా ప్రజల పక్షాన నిటారుగా, నికార్సుగా నిలబడ్డారని కొనియాడారు. మీ కష్టం, శ్రమ వృథా కాలేదని తెలిపారు. తెలంగాణలో ప్రజాస్వామ్య పునరుద్ధరణలో మీ అందరి పాత్ర మరువలేనిదని.. ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

## కౌంటింగ్‌కు..కౌండ్‌డౌన్

(మొదటిపేజీ తరువాయి)

కేటాయించారు. చిన్న నియోజకవర్గంలో ఉదయం 10గంటలకల్లా ఫలితం వెలువడే అవకాశం ఉంది. ఇక, పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు కోసం ప్రత్యేకంగా 500 ఓట్లకు ఒక టేబుల్ చొప్పున ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కూడా సమాంతరంగా జరుగుతుందని చెప్పారు వికాస్‌రాజ్. లక్షా 80వేల మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నార న్నారు. తెలంగాణ ఎన్నికల బరిలో 2వేల 290 మంది అభ్యర్థులు ఉండగా... వీరిలో 221 మంది మహిళలు, ఒకరు ట్రాన్స్‌జెండర్. తెలంగాణలో మొత్తం 71.06 శాతం పోలింగ్ జరిగిందన్నారు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్. మునుగోడులో అత్యధికంగా 91.5 శాతం పోలింగ్ నమోదు కాగా.. యాకుత్‌పురాలో అత్యల్పంగా 39.6శాతం పోలింగ్ నమోదైనట్లు వికాస్ తెలిపారు. గత ఎన్నికలతో పోలిస్తే మూడు శాతం పోలింగ్ తగ్గిందని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా రీపోలింగ్‌కు అవకాశం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 79 నియోజకవర్గాల్లో 75శాతం కంటే ఎక్కువ పోలింగ్ నమోది. స్ట్రాంగ్ రూంలకు అన్ని రకాలుగా భద్రత చర్యలు తీసుకున్నామని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. 49 ప్రాంతాల్లో లెక్కింపు కేంద్రాలు ఉన్నాయని వివరించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద నలుగురు ఎన్నికల సిబ్బంది ఉంటారని వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1.80 లక్షల మంది ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. కూకట్‌పల్లి, ఉప్పల్, మల్కాజ్‌గిరి, పఠాన చెరువు, నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాలు 400 పైగా ఉండటంతో ఇక్కడ మాత్రం 20 టేబుల్స్ ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్, ఎల్బీనగర్, శేర్‌లింగంపల్లి, మహేశ్వరం, మేడ్చల్ నియోజకవర్గాల్లో 500 పైగా పోలింగ్ కేంద్రాలుండటంతో 28 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగింది.రేపు జరుగనున్న కౌంటింగ్ ఏర్పాట్లపై సీపీలు, ఎస్పీలతో డీజీపీ అంజనీ కుమార్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## భారీ మెజార్టీతో విజయం సాధిస్తున్నా

**బిజెపి నేత బండి సంజయ్ ధీమా**

**కరీంనగర్,డిసెంబర్2 :** కరీంనగర్‌లో భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఎన్నికల్లో అధికార పార్టీ అనేకఅడ్డంకులు సృష్టించినా తట్టుకుని కాషా జెండాపట్టుకుని తెగించి కొట్లాడిన కార్యకర్తలే నిజమైన హీరోలన్నారు. మంత్రి గంగుల కమలాకర్ ఓటమి ఖాయమని అన్నారు.

కరీంనగర్‌లో ప్రశాంత వాతావరణ నెలకొల్పి అందరికీ స్ఫూర్తిగా నిలుపుతామ న్నారు. పేదల ఇళ్లను కబ్జా చేసే వారిపై, భూకబ్జాదారుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కరీంనగర్ ఓటర్లపై తనకు నమ్మకం, విశ్వాసం ఉంద న్నారు. ఎన్నికల్లో సహకరించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్‌లో ఓడిపోతామనే అక్రోశంతో అధి కార పార్టీ నేతలు వ్యవహరించారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీ సీట్లు సాధి స్తామ న్నారు. ఫలితాలు వెలువడ్డాక ఎమ్మెల్యేల అభి ప్రా యాలు పరిగనణలోకి తీసుకుని జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. మేనిఫెస్టో హామీల అమలు చేస్తామని, భూ కబ్జాలపై బీజేపీ ఇచ్చినమాటకు కట్టుబడి ఉం టుందన్నారు. పేదల ఇళ్లను కబ్జా చేసే వారిపై, దౌర్జనం చేసే వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయన్నారు. కరీంనగర్‌లో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పి స్ఫూర్తిదాయకమైన వాతావరణాన్ని కల్పిస్తామన్నారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రత

**అవాంఛనీయ ఘటనలు జరక్కుండా చర్యలు**

**అధికారులకు ఆదేశాలు ఇచ్చిన డిజిపి**



**హైదరాబాద్,నవంబర్2 :** తెలంగాణ వ్యాప్తంగా ఆదివారం జరగనున్న ఓట్ల కౌంటింగ్ భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని తెలంగాణ రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ సెంటర్లలో ఫలితాలు వస్తున్న సమయంలో, కౌంటింగ్ సెంటర్ బయట కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రౌండ్ల వారీగా వస్తున్న వివరాలను బట్టి కౌంటింగ్ సెంటర్ బయట పోలీసు బందోబస్తును పై అధికారులు సమీక్షించాలని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల మధ్య ఎలాంటి ఘర్షణలు జరగాకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు వారి ఆస్తులకు కూడా భద్రత కల్పించామని చెప్పారు. గెలిచిన అభ్యర్థులు ర్యాలీ తీసే విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని డీజీపీ అంజనీ కుమార్ సూచించారు. సీపీలు, ఎస్పీలతో డీజీపీ శనివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తుపై సమీక్షించారు. లెక్కింపు కేంద్రాల వెలుపల పటిష్ఠ నిఘా పెట్టాలని, కేంద్రాల లోపల సైతం దృష్టి సారించాలని అంజనీ కుమార్ సూచించారు. చివరి రౌండ్లలో ఉత్కంఠగా ఉండే అవకాశం ఉంటుందని, ఆ సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. లెక్కింపు కేంద్రాల వద్ద ఎవరినీ గుమిగూడనివ్వొద్దని, పికెటింగ్ చేయడంతో పాటు అదనపు బలగాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ప్రతీకారదాడులు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోటీలో ఉన్న ప్రధాన పార్టీ అభ్యర్థులతో పోలీసు అధికారులు సమన్వయం చేసుకోవాలని, ఎవరు గెలుపొందిన పోలీసులకు సహకరించేలా వివరించాలని చెప్పారు. ఇప్పటి వరకు ఎలాంటి విఘాతం లేకుండా ఎన్నికల బందోబస్తు నిర్వహించామని, ఈ రెండు రోజులు మరింత అప్రమత్తంగా ఉండి, ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సీపీలు, ఎస్పీలను అంజనీ కుమార్ ఆదేశించారు.

# మొక్కుబడిగా జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం !

ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్నా కారణాలను గుర్తించి నివారణ చర్యలను పట్టించుకోవడం లేదు. ఇంతకన్నా దారుణం మరోటి కాదు. సుప్రం మొట్టికాయలు వేస్తున్నా పట్టింపు లేకుండా పోయింది. పాలకుల నిర్లక్ష్యానికి ఇంతకన్నా నిదర్శనం లేదు. మనది వ్యవసాయిక దేశం..వ్యవసాయమే మన ప్రధాన వనరు. మనకున్న భూమి, నీటి వసతులు ఎంతో విలువైనవి, సారవంతమైన నేలలు, సహజ జలవనరులు మనసొంతం. భారతదేశం అనాదినుంచి వ్యవసా యన్ని ఆధారంగా చేసుకుని ముందుకు సాగుతోంది. వ్యయసాయాన్ని నమ్ముకున్న మనం.. వ్యవ సాయాధారిత రంగాలనే ఎంచుకోవాలి. మానవులను కబళించే..ఆరోగ్యాన్ని హరించే పరిశ్రమల జోలిక వెళ్లకుండా ప్రజలు చైతన్యం కావాలి. పరిశ్రమలను కొనితెచ్చుకుని అనారోగ్యం తో జీవించడం అసవరమా అని ఆలోచించాలి. విషతుల్య పరిశ్రమలకు వ్యతిరేకంగా పోరాడాలి.అవసరమైతే వాటిని మూసివేయించాలి. కేవలం వ్యవసాయంతో పాటు,అనుబంధ రంగాలకు మాత్రమే ప్రోత్సాహం ఇచ్చుకునేలా చూడాలి. లేకుంటే మన వనరులు కలుషితం కాగలవు. ఇప్పటికే మన నదులు కలుషితం అవుతున్నాయి. దేశంలో కాలుష్యం పెరగకుండా, కాలుష్యం కాకుండా చర్యలు తీసుకుంటే తప్ప మనుగడ సాధ్యం కాదు. అయితే మధ్యలో వచ్చిన పాలకులు కక్కుర్తిపడిన ఖర్మానికి ప్రజలు కష్టాలు, నష్టాలు అనుభవించాల్సి వస్తోంది. దేశ జనాభా పెరుగుతున్నా మనకు సరైన పౌష్టికాహారం నేటికీ అదండం లేదు. ఈ క్రమంలో మనమంతా చైతన్య వంతులం అయ్యి మన సహజ వనరులు కలుషితం కాకుండా కాపాడు కోవాల్సి ఉంది. కొండలుగుట్టలను కాపాడుకోవాలి. అడవుల ను రక్షించుకోవాలి. అడవులను, కొండలను నరకడం కూడా పర్యావరణ విధ్వంసం కిందకే వస్తుంది. కాకినాడ తీరంలో మడ అడవులను నరకడంతో ఎన్నో దుష్ఫలితాలు ఎదుర్కొంటున్నాం. మట్టి కలుషితం అయినా, నీరు కలిషితం అయినా మన జీవన మనుగడ ప్రశ్నార్థకం కాగలదు. అయితే ప్రభుత్వాలు ఇబ్బడిముబ్బడి గా కాలుష్యం వెదజల్లే పరిశ్రమలకు అనుమ తులు ఇవ్వడం వల్ల మన నీను, భూమి కలుషితం అవుతోంది. పర్యావరణ కాలుష్యం ఎక్కువై ప్రపంచ మానవాళి పలు అనారోగ్య సమస్యల వలయంలో చిక్కుకొవటమే కాకుండా మార్కెట్లో మానవ వనరుల కొరతకు దారి తీస్తుంది. పారిశ్రామిక వ్యర్థాలను ఇబ్బడి ముబ్బడిగా పడేయడం వల్ల సిరులు పండే నేల,జీవాధారమైన నీరు కాలుష్యమౌతుంది. వాహనాలు, పరిశ్రమలు వదిలే పొగగాలి కాలుష్యాన్ని తద్వారా ఉత్పన్నమయ్యే వేడి సమీప ప్రాంతాల జలాశయాల ఉష్ణోగ్రతను పెంచడం ద్వారా ఉష్ణ కాలుష్యాన్నీ పెంచుతోంది. ఈ విధంగా మనం చేస్తున్న అకృత్యాల వల్ల కార్బన్ ఉద్గారం ఎక్కువ కావడం తో వాయు కాలుష్యం ఏర్పడి వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయి. వాయు కాలుష్యం వల్ల శ్వాస కోశ వ్యాధులు,వివిధ రకాల మెదడు, గుండె సమస్యలు పెరుగుతున్నాయి. వాయు కాలుష్యం పెరిగి తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులు, ఉబ్బసం, మెదడులో రక్తం గడ్డ కట్టడం, కంటిచూపు మందగించడం లాంటిరుగ్మతలు ఎక్కువ అవుతున్నా యని అనేక ఆరోగ్య సర్వేలు వెల్లడించాయి. నేడు మనం నిత్యం వాడే పాలు పండ్లు కూరగాయలు కలుషితమౌతున్నాయి. అలాగే పండించే పంటలు కాష్యంబారిన పడుతున్నాయి.

ఈ పదార్థాలు తినడం వల్ల కూడా విపరీతమైన ఆరోగ్య సమస్యలు కొనితెచ్చుకుంటున్నాం. కాలుష్యం ఫలితంగా ప్రపంచంలో మానవజాతి నయం చేయలేని భయంకర రోగాలబారిన పడి వైద్య, ఆరోగ్య రంగానికి సవాల్‌గా పరిణమిం చడం చూస్తున్నాం. అతి పారిశ్రామికీకరణ అన్నది మానవాళిని దెబ్బతీస్తుందని గుర్తించాలి. పచ్చని పంట పొలాలు విషతుల్యం అవుతాయి. ఇటీవల విశాఖలో జరిగిన గ్యాస్ లీకేజ్ ఘటన తక్కువదేమీ కాదు. ఇలాంటి పరిశ్రమలు అవసరమా అన్నది ఆలోచన చేయాలి. మనకున్న భూమిని, ప్రకృతిని కాపాడుకునేందుకు గట్టి సంకల్పం కావాలి. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు,అడవుల విధ్వంసం, పట్టణీక రణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి.

కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తి నప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంక పర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ ఎలాంటి చర్యలూ చేపట్టలేదు.

మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు.

# దివ్యాంగులకు చేయూత అందించడం మానవ ధర్మం

## డిసెంబర్ 3... దివ్యాంగుల దినోత్సవం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబరు 3వ తేదీన నిర్వహించ బడుతుంది. రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగులు ఎదుగుదలను ప్రోత్సహించేలా ఈ దినోత్సవం ప్రయత్నిస్తుంది.గతంలో యుద్ధాలలో వికలాంగులైన సైనికులు మాత్రమే ప్రతి సంవత్సరము మార్చి 3వ ఆదివారము నాడు వికలాంగుల దినోత్సవము జరుపుకునేవారు. దానిని ఐక్యరాజ్య సమితిలో ఆమోదించి అన్ని రకాలుగా వికలాంగులైన వారందరు ప్రపంచ యావత్తు ఈ వేడుకలను నిర్వహించు కోవాలని ప్రతి సంవత్సరము మార్చి 3వ ఆదివారాన్ని "ప్రపంచ వికలాంగుల దినోత్సవము"గా ప్రకటించ బడినది. అలాగే 1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరముగా ఐక్యరాజ్య సమితి ప్రకటించటం ఆ సంవత్సరములో ఎన్నో కార్యక్రమాలు రూపొందించడం జరిగింది. వికలాంగులకు సమాన అవకాశాలు, హక్కులు కలిపించి వారందరిని సమాజ అభివృద్ధిలో భాగం చేయాలనే లక్ష్యంతో 1976లో ఐక్యరాజ్య సమితి 1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరంగా ప్రకటించింది. అలాగే, 1983 నుండి 1992 వరకు ఐక్యరాజ్య సమితి వికలాంగుల దశాబ్దంగా ప్రకటించింది.ఎన్నో వర్గాల వారికి అనగా కార్మికులకు మేడే - మే 1వ తేదీన, పిల్లలకు చిల్డ్రన్ స్డే నవంబర్ 14వ తేదీన, మహిళలకు ఉమెన్స్ డే మార్చి 8వ తేదీన చివరకు ప్రేమికులకు వాలెంటైన్స్ డే ఫిబ్రవరి 14వ తేదీన ఇలా ప్రతిదానికి ఒక నిర్దిష్టమైన తేది ఉంటే వికలాంగులకు మాత్రం నిర్దిష్ట మైన లేదీ. నాడు కాకుండా మార్చి 3వ ఆదివారం "ప్రపంచ వికలాంగుల దినోత్సవము" జరుపడం వలన ప్రతి సంవత్సరము ఏదో ఒక తేదీన రావడం వలన ఫలాన తేది వాడు వికలాంగుల దినోత్సవము అని గుర్తించ లేకపోవడం జరిగినది.

ఈ విషయమై 1994వ సంవత్సరము మొదటిలోనే ఐక్యరాజ్య సమితిలో మరొక పర్యాయం చర్చించి మార్చి 3వ ఆదివారం నాడు జరుపుతున్న "ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని" 1994 నుండి డిసెంబర్ 3వ తేదీనాడు "అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవముగా" జరపాలని ప్రకటించ బడినది. ఆ నాటి నుండి అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలు ప్రతి సంవత్సరము డిసెంబర్ 3వ తేదీనాడు యావత్తు ప్రపంచములో నిర్వహించ బడుచున్నవి. 1995 వికలాంగుల హక్కుల చట్టం వచ్చినప్పటి నుండి వికలాంగుల సంక్షేమము మరియు అభివృద్ధి కై పలు పథకాలు ప్రవేశ పెట్టబడినవి. వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడడంకోసం 1992లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ఈ దినోత్సవం మొదలై,1998 నుండి ప్రతి సంవత్సరం వికాలాంగులకు సంబంధించిన ఒక అంశంతో అన్ని దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపు కుంటున్నాయి.

ఆంధ్రప్రదేశ్ లో 1981లో ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ ఏర్పాటు చేయడం, తరువాత 1983లో వికలాంగుల సంక్షేమ శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. వాస్తవానికి ఆంగ్ల భాషలో హ్యాండి క్యాప్ డ్, డిజేబుల్డ్, ఫిసికల్లీ ఛాలెం జ్డ్ అని రక రకాల పదాలు వాడుతున్నా, తెలుగులో అంగవికలులను "వికలాంగులు" కాకుండా "దివ్యాంగులు"గా పేర్కొనడం సమంజసంగా భావించి, సాధ్యమైనంత వరకూ వికలాంగులు అనే పదం వాడుక భాషలో తీసేసి, అలాగే దివ్యాంగులు పదమే వాడుతున్నారు.




సమాజంలోని దివ్యాంగుల పట్ల స్వాభావిక గౌరవం, వ్యక్తిగత స్వయం ప్రతిపత్తి, వివక్షత లేని సమాజం, అవకాశాల సమానత్వం, అవరోధ రహిత వాతావరణం నిర్మాణం కొరకు, దివ్యాంగుల హక్కులకు కలుగ జేయడానికి కేంద్ర ప్రభుత్వం 2016లో దివ్యాంగుల హక్కుల చట్టాన్ని రూపొందించింది. దీన్ని రాష్ట్ర స్థాయిలో అమలు చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల హక్కుల నియమాలు 2018లో రూపొందించారు.

ఈ చట్టంలో భాగంగా దివ్యాంగులకు అన్ని రంగాలలో సమానత్వం కల్పించడానికి ప్రత్యేక హక్కులతో పాటు 5% రిజర్వేషన్ కల్పించారు. వారి స్వాలంబనకై తెలంగాణ రాష్ట్రం లో తెలంగాణ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేని విధంగా సుమారు ఏడు లక్షల 30 వేల దివ్యాంగులకు ప్రతి నెల మూడు వేల పదహారు రూపాయలు పెన్షన్లు ఇవ్వడం జరుగుతున్నది.

అలాగే వారికి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో వెళ్లడానికి అవరోధ రహిత వాతావరణం కల్పించుటకు, అన్ని సంస్థల్లో ర్యాంపులు నిర్మాణమే గాక అచట దివ్యాంగులు ఉపయోగించుకునే మూత్రశాలలు, వీల్ చైర్ లు ఏర్పాటు చేయడానికి ఈ చట్టం వీలు కల్పించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించడానికి స్వయం ఉపాధి పథకం కింద 60 శాతం నుంచి 80 శాతం వరకు సబ్సిడీతో రుణాలు మంజూరు చేయడం జరుగుతున్నది.

దివ్యాంగులకు వారి కార్యక్రమాలు నిర్వహించడం కొరకు వారికి కావలసిన ఉపకరణాలను అందజేయడం ఉచితంగా అందచేయడం జరుగుతున్నది. ప్రస్తుతం పెరుగుతున్న సాంకేతికను జోడించి అనేక అభివృద్ధి చెందిన ఉపకరణాలను కూడా అందజేయడం జరుగుతున్నది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం సంబంధిత మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో పైలెట్ ప్రాజెక్టుగా 390 మందికి దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్స్ ఉచితంగా అందజేయడం జరిగింది.అలాగే ప్రస్తుత కొవిడ్-19 పరిస్థితుల్లో దివ్యాంగులకు ఇబ్బంది కలగకుండా వారికి కావాల్సిన సేవలు అందజేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఏర్పాటు చేసింది. ఈ టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసిన దివ్యాంగులకు వారికి కావలసిన నిత్యావసర వస్తువులు మందులు ఉపకరణాలు, అలాగే వారికి కావలసిన అనుమతి పత్రాలను అంద జేయడానికి ఈ టోల్ ఫ్రీ సేవలు అందుబాటులోకి తెచ్చారు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# మిషన్ పరంధామయ్య



ఆడిటోరియం చప్పట్లతో మారు మ్రోగి పోతున్నది. స్టేజ్ వెనుక తెర కు"మిషన్ పరంధామయ్య ఆవిష్కరణ సభ"అంటూ పెద్ద పెద్ద అక్షరాలతో బ్యానరు అతికించారు. ఏడవ తరగతి చదువుతున్న కైలాష్ ను అందరూ పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. కైలాస్ చదివే పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్టేజ్ పై మాట్లాడుతూ"కైలాస్ సాధించిన ఘనత చాలా గొప్పది. మా పాఠశాలకు గర్వకారణం గా నిలుస్తుంది.

ఇంత చిన్న వయసులోనే"మిషన్ పరంధామయ్య "ప్రాజెక్టును అభివృద్ధి చేసి, ఆవిష్కరించడం చాలా గొప్ప విషయం. ఇప్పటికే ఈ మిషన్ పరంధామయ్య గురించి మీకు అందరికీ తెలిసి ఉంటుంది. మిషన్ పరంధామయ్య అనే చేతి పరికరం ద్వారా మన ఎదురుగా ఉన్న వ్యక్తి యొక్క మనోభావాలను మనం సులువుగా తెలుసుకోవచ్చు. నేటి సమాజంలో ముఖానికి నవ్వు పులుముకొని మాట్లాడుతూ, మన వెనక గోతులు తీసే వారే ఎక్కువ మంది ఉన్నారు. అటువంటి వారి స్వభావము మనకు సులువుగా ఈ మిషన్ తెలియజేస్తుంది. ఇది ప్రతి ఒక్కరి దగ్గర ఉండాల్సిన పరికరం. మనతో మాట్లాడే వ్యక్తి స్వభావాన్ని మనకు తెలియజేస్తుంది ఈ పరికరం. కైలాస్ ఇంత చిన్న వయసులోనే ఇటువంటి పరికరం కనుగొనడం చాలా గొప్ప విషయం.

కైలాస్ మా పాఠశాలలో 7వ తరగతి చదువుతూ ఉండటం మాకు మరింత గర్వకారణం. కైలాస్ మరిన్ని ప్రయోగాలు చేసి దేశము గర్వించదగ్గ శాస్త్రవేత్తగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం. కైలాస్ కు మా పాఠశాల మేనేజ్మెంట్ తరఫున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసుకుంటున్నాం. ఇప్పుడు మిషన్ పరంధామయ్య పరికరం ఆవిష్కరణ న స్థానిక శాసనసభ్యుల ద్వారా జరుగుతుంది. అనంతరం కైలా స్ కు చిరు సన్మానం"అని ప్రధానోపాధ్యాయులు కైలాస్ సాధించిన విజయం గురించి చెప్పి, ఆ నియోజకవర్గం శాసనసభ్యుల ద్వారా "మిషన్ పరంధామయ్య"పరికరం ఆవిష్కరించి, చిన్నారి కైలాస్ ను సత్కరించారు. కైలాస్ ముఖము వెలిగిపోతున్నది.

ప్రధానోపాధ్యాయులు కైలాస్ తో ఈ మిషన్ పరంధామయ్య ప్రాజెక్టుకు ప్రేరణ ఎవరో చెప్పమని అడిగారు. కైలాస్ మైక్ అందుకొని సభ లో ఉన్న అందరికీ నమస్కరించి"నేను ఈ ప్రాజెక్టు చేయడానికి ప్రధానమైన కారణం మా తాతయ్య పరంధామయ్య. అందుకే నా ఈ ప్రాజెక్టుకు'మిషన్ పరంధామయ్య'అని పేరు పెట్టాను. మా తాతయ్య నాతో ఎప్పుడు'నల్లని వన్నీ నీళ్ళని, తెల్లని వన్నీ పాలని అనుకోకు'అని చెప్పేవారు. ఎందుకు తాతయ్య! అలా అంటున్నవని అడిగితే మనుషులు బయటకు చాలా మంచిగా మాట్లాడుతారు. కానీ లోపల మన గురించి చెడు ఆలోచనలు చేస్తుంటారు. మన లోపల మనిషి బయట పడడు. మనతో నమ్మకముగా ఉంటూనే, నమ్మకద్రోహం చేస్తారు. అందుకే మనుషులతో జాగ్రత్తగా ఉండాలి సుమా!అని నాకు పదే పదే చెప్పేవారు. అందుకే ఆలోచించాను. మనిషి లోని 'లోపల మనిషిని' మనమంతా తెలుసుకోవాలి.

అప్పుడే రక్షణాత్మకముగా జీవిస్తాం. మన ఎదుటి వ్యక్తిలోని భావాలు మనకు తెలిస్తే, మనం వారితో ఎలా మెలగాలో తెలుసుకోగలం. అందుకే ఈ పరికరాన్ని నేను కనుగొన్నాను. ఇది మన చేతికి వాచీలా కట్టుకుంటే, మన ఎదుటి వ్యక్తి కి తన మనసులో మన పట్ల ఉన్న అభిప్రాయం మనకు తెలుస్తుంది. అదే ఈ 'మిషన్ పరంధామయ్య ప్రాజెక్టు' యొక్క సారాంశం"అని చెప్పాడు. ఆడిటోరియం అంతా మరోసారి కరతాళ ధ్వనులతో మారు మ్రోగిపోయింది. అందరూ కైలాస్ వైపు ప్రశంసాపూర్వకంగా చూస్తున్నారు. స్టేజ్ పై ఉన్న కైలాస్"అదిగో మా తాతయ్య పరంధామయ్య గారు ఆ చివర వరుసలో కూర్చున్నారు"అని చెబుతూ"తాతయ్య నువ్వు స్టేజ్ పైకి రా... తాతయ్య... తాతయ్య రా..!"అంటూ గట్టిగా పిలుస్తున్నాడు కైలాస్.

పక్కనే పడుకున్న కైలాస్ తాతయ్య పరంధామయ్య"ఒరేయ్ కైలాస్! నేను నీ పక్కనే ఉన్నాను ఏమిటా కలవరింపులు!"అని నిద్ర లేపారు."అయ్యో నేను ఇంతవరకు కలగన్నానా?"ఇతరుల మనసులోని భావాలు చదివే ఇటువంటి పరికరం ఒకటి కనుక్కుంటే చాలా బాగుంటుంది"అని అనుకున్నాడు కైలాస్. తాతయ్యకు కూడా అదే విషయం చెప్పాడు. కైలాస్ తాతయ్య పరందామయ్య"ఆలోచిస్తే సాధ్యం కానిదేమీ లేదు... నీ వంతు ప్రయత్నం మొదలుపెట్టు. సాధించగలవు" అంటూ కైలాస్ భుజం తట్టాడు తాతయ్య.

**మొర్రి గోపి**
**కవిటి, శ్రీకాకుళం జిల్లా**
**8897882202**

# ప్రభుత్వ పథకాలకు దూరంగా కార్మికులు

## అసంఘటితరంగానికి అందని సంక్షేమ పథకాలు

విజయవాడ,డిసెంబర్2 : అసంఘటిత రంగంలో కార్మికులకు నేటికీ ప్రభుత్వ పథకాలు వర్తించడం లేదు. నిత్యకూలీలకు జీవితం దినదినగండంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లో అసంఘటిత రంగంలోని కార్మికుల పరిస్థితి దయనీయంగానే ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు పలు వర్గాల వారికి ప్రమాద బీమా పథకాలను అమలులోకి తెచ్చాయి. సంక్షేమ రంగాల్లోనే ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో 46 లక్షల కార్మికులకు, తెలంగాణలో 32 లక్షలమందికి బ్యాంకు ఖాతాలే లేవు. ఉపాధి హామీ కార్మికులు, నిర్మాణ రంగంతో పాటు వ్యవసాయాధారిత వృత్తులపై ఉన్నవారు ఇబ్బందుల్లో ఉన్నారు. వ్యవసాయం, సేవారంగం, స్వయంఉపాధి వంటి అసంఘటిత రంగాల్లో పెద్దసంఖ్యలో కార్మికులున్నారు. ఉపాధి హామీ కూలీలు, నిర్మాణ రంగంలోనివారు, ఇళ్లల్లో పని మనుషులు, పారిశుద్ధ్య కార్మికులు, వీధి వ్యాపారులు, ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లు, రిక్షా కార్మికులు... ఇలా ఎక్కడ చూసినా దేశంలో అసంఘటిత కార్మికులే కనిపిస్తారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో కార్మిక చట్టాలు బలంగా ఉన్నాయి. వారి సంక్షేమానికి సంస్థాగత వ్యవస్థలున్నాయి. కానీ మనదగ్గరే వారికి అండదక్కడం లేదు. తమకు వచ్చే వేతనాలను నగదు రూపేణా పొందడం, వాటితోనే లావాదేవీలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఎక్కువగా ప్రైవేటు అప్పులపై ఆధారపడటమూ బ్యాంకులకు దూరంగా ఉండటానికి కారణమవుతోంది. అసంఘటిత కార్మికుల పిల్లలకు సరైన విద్య అందడం లేదు. రుసుములు, వ్యయాలు, ప్రయాణ భారాల కారణంగా చాలామంది చదువుకు దూరంగా ఉంటున్నారు. దేశంలో అసంఘిటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు బ్యాంకు ఖాతాలు తెరిపించి నెలజీతాలు ఠంచనుగా వారి కాతాల్లో పడేలా చేస్తామని గతంలో కేంద్ర కార్మికశాఖ మంత్రిగా ఉన్న సమయంలో బండారు దత్తాత్రేయ ప్రకటించారు. అసంఘటిత రంగంలోని దాదాపు 30కోట్ల మందికి పైగా కార్మికులకు ఇప్పటివరకు బ్యాంకు ఖాతాలు లేవు. 2014 నుంచి జన్‌ధన్ యోజన అమలులోకి వచ్చిన తరవాత 25 కోట్ల మంది ఇందులో చేరారు. అసంఘటిత కార్మికులకు మాత్రం ఇది అందని ద్రాక్షగానే మిగిలింది. దీంతో వీరికి ఖాతాలతో పాటు ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశించారు. ఆయా కంపెనీలు కూడా ఇక నేరుగా జీతం మొత్తాన్ని ఖాతాల్లో వేయాల్సి ఆగత్యం ఏర్పడుతుందని అనుకున్నారు. ఖాతాలు లేకపోవడం, గుర్తింపు లేకపోవడం వల్ల ఇపపటి వరకు వీరికి వైద్య సేవలూ అందడం లేదు. గుర్తింపు పత్రాలు, భవిష్యనిధి ఖాతాలు లేనందువల్ల కార్మిక రాజ్యబీమా ఆసుపత్రుల్లోనూ సేవలు పొందలేక పోతున్నారు.

ఫించన్ సౌకర్యం చాలామందికి అందుబాటులో లేదు. పిల్లలకు ఉపకార వేతనాలు రావడం లేదు. ప్రమాదవశత్తూ మరణించినా, గాయపడినా సరైన సాయం అందడం లేదు. చికిత్సలకే పరిమితం చేసి ఇంటికి పంపిస్తున్నారు. దేశంలోనే అతిపెద్ద పథకంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో ఉంది. కానీ, ఎండ, వాన, చలిలో శ్రమించే కూలీలకు కనీస వసతులు లేవు. తాగునీరు, నీడ, ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులు తదితర కనీస వసతులు అందుబాటులో ఉంచాలని ఉపాధి హామీ చట్టం స్పష్టంగా చెబుతోంది. కానీ అలా జరగడం లేదు. ఈ కార్మికులకు కనీస చట్టాలను అమలు చేయాల్సిన బాధ్యత కార్మిక శాఖపై ఉంది.

# భోపాల్ దుర్ఘటన నేర్పిన గుణపాఠాలు

## ప్రజల ప్రాణాలకు రక్షణ ఇవ్వలేని పాలకులు

## ఏళ్లు గడుస్తున్నా నేటికీ నరకయాతనే

**భోపాల్,డిసెంబర్2 :** సరిగ్గా 39 ఏళ్ల క్రితం 1984 డిసెంబర్ 2న మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ నగరంలో 'యూనియన్ కార్బైడ్ కెమికల్స్' ఫ్యాక్టరీలో నుంచి విషవాయు వులు వెలువడి నగరంలోని వేలాదిమంది ప్రజలను నిమిషాలలో మట్టుబెట్టాయి. ఈ ఘోరకలిని అందరూ గుర్తుంచుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 2ను 'జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం'గా ప్రకటించింది. భోపాల్ యూనియన్ కార్బైడ్ కంపెనీ నుండి వెలువడిన మిథేల్ ఐసోసైనేట్ అనే విషపూరిత రసాయన వాయువు వల్ల దుష్ఫలితాలను నేటికీ అనుభవిస్తున్నాం. భోపాల్ నగరంలో ఆరోజు. అమెరికాకు చెందిన అతి పెద్ద బహుళజాతి కంపెనీ ఒక స్టోరేజ్ ట్యాంకు నుండి వెలువడిన విషవాయువు కారణంగా నిద్రిస్తున్న నగర మంతటా వ్యాపించింది. 2,500 మంది అప్పటికప్పుడే మరణించగా క్రమంగా మృతుల సంఖ్య 22 వేల మందికి చేరింది. దాదాపు అయిదు లక్షల యాభైవేల మంది ప్రజలు తీవ్రమైన ప్రభావానికి గురయ్యారు. వందలాదిమంది శాశ్వతంగా వికలాంగులయ్యారు. గర్భిణీ స్త్రీలు మృత శిశువులను ప్రసవించారు. 15 వేల పశువులు, ఇంకా వేల సంఖ్యలో పక్షు లు కూడా చనిపోయాయి. ఈ విష వాయువు వల్ల సంభవించే దీర్ఘకాలిక ప్రభావాల వల్ల నేటికీ ప్రజలు వైద్యం చేయించుకోవాల్సి దుస్థితిని చూస్తు న్నాం. ఆ విషపూరిత వ్యర్థాలు తీవ్ర పరిణామాలతో భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నాయి. వీటిని సక్రమంగా నిల్వ చేయకపోవడం వల్ల ప్రమాదం కొనసాగుతూనే ఉంది. ఈ దారుణమైన దుర్ఘటనకు కారకులెవరన్నది పక్కన పెడితే ఇలాంటి పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడం ద్వారా మన ప్రజలను మనమే చంపుకుంటు న్నామన్న విషయాన్ని పాలకులు గుర్తించడం లేదు.అణుప్రమాదాల చరిత్రలోనే అతి పెద్దదైన ప్రమాదం జపాన్‌లోని ఫుకుషిమా ఘటన. దీని నుండి కూడా మన పాలకులు ఎటువంటి పాఠం నేర్చుకోలేదు. భోపాల్ విషయవాయువు వెలువడడానికి ముందు ప్లాంటులో భద్రతా చర్యలు సక్రమంగా లేవని, ప్రమాదకరంగా ఉన్నాయన్న మెచ్చరికలను కంపెనీ పట్టించుకోలేదు. వారు తమ స్వలాభం కోసం కార్మికులను, ప్రజలను బలిపశువులను చేశారు. భోపాల్ ప్లాంట్‌లో భద్రతాచర్యలు లేవనే సమస్యను ఆ ప్లాంట్‌లోని కార్మిక సంఘాలు పదేపదే లేవనెత్తాయి. వాటిని యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ చివరకు బాధపడిందెవరు? కార్మికులు, భోపాల్‌లోని పేదలు మాత్రమే. ప్లాంట్ చుట్టూ ఉన్న కార్మికుల కాలనీలు, పేదల బస్తీలు, మురికివాడల్లో నివసించేవారే ఎక్కువగా నష్టపోయారు. నిందితులను శిక్షించేందుకు ప్రభుత్వం సర్యలు చర్యలు తీసుకోలేక పోయింది. బాధ్యులకు శిక్షపడిన తీరు కూడా అనుమానమే. భోపాల్ ప్రజలకు తగిన విధంగా నష్టపరిహారం ఇచ్చారా అంటే అదీ అరకొరే. వారి వైద్య ఖర్చులు చెల్లించడం లాంటివి కూడా అంతంతమాత్రమే. ఇలాంటివి జరగకుండా అడ్డుకునేందుకు, జవాబుదారీతనం కల్పించేందుకు భారత ప్రభుత్వం గుణపాఠాలు నేర్చుకోలేదు. దోపిడీ చేసేవారికి, బహుళజాతి కంపెనీల అత్యాశకు, ప్రభుత్వంలోని వారి మద్దతుదార్లకు వ్యతిరేకంగా దోపిడీకి గురౌతున్న పేదలు జరిపిన పోరాటమే.

# అన్నా..! హుజురాబాద్ బాద్ షా ఎవరే?!

## గవర్నమెంట్ ఏది వస్తదే...?

## ప్రజల్లో ఎన్నికల ఫలితాలపై జోరుగా చర్చలు

**జమ్మికుంట డిసెంబర్ 02 (ప్రజామంటలు):** ఎన్నికల ఫలితాలు ఆదివారం నాడు వెలువడనుండగా హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల్లో జోరుగా ఎవరు గెలుస్తారు అనే దానిపైన చర్చలు జోరుగా జరుగుతున్నాయి. ఎన్నికలు వచ్చే అయిపాయె..ఈసారి పెద్దగా ఎన్నికలు హడావుడి లేదు అన్న మీ ఊళ్ళో ఎవరికి ఎక్కువ ఓట్లు పడ్డాయ్ అన్నా అంటూ ఇద్దరు ముగ్గురు కలిస్తే చాలు ఇదే చర్చ.. మీ గ్రామంలో ఓటుకు ఎంత ఇచ్చిండు అన్నా మా గ్రామంలో చాలా తక్కువ ఇచ్చిళ్ళు అన్న అంటూ ఒకరికొకరు చర్చించుకుంటూన్న పరిస్థితి నియోజకవర్గం లోని గ్రామాల్లో నెలకొంది. ఈసారి హుజురాబాద్ లో ఎవరు గెలుస్తారు వడితల ప్రణవ్ , కౌశిక్ రెడ్డి, ఈటెల రాజేందర్ ఈ ముగ్గురి లో విజయం ఎవరిని వరించనున్నదో అనుకుంటూ చర్చలు, గుసగుసలు, మీ ఊళ్లో ఎవరికి ఎక్కువ పడ్డాయి ఓట్లు అనేటువంటి చర్చ తప్ప మరో డిస్కషన్ లేదు. ఒకవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం ఉన్న నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ మొత్తం కాంగ్రెస్ వైపు చూపిస్తుండగా, హుజురాబాద్ లో మాత్రం త్రిముఖ పోరు నెలకొని ఎవరు గెలిచినా 1000 నుండి 2000 ఓట్ల తేడాతో గెలిచే అవకాశం ఆగుపడుతున్నట్లుగా చర్చించుకుంటున్నారు. మొత్తానికి హుజురాబాద్ బాద్ షా ఎవరు అనేది ఆదివారం మధ్యాహ్నం వరకు తేలనున్నది.



# ఓట్ల లెక్కింపు కోసం పటిష్ట బందోబస్తు

## ఆదివారం ఉ. 6 గంటల నుండి

## సోమవారం ఉ. 6 గంటల వరకు 144 సెక్షన్ : జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల డిసెంబర్ 02 (ప్రజామంటలు):** శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ యొక్క 144 సెక్షన్ రేపు ఉదయం 6 గంటల నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు.144 సెక్షన్ అమలులో ఉన్నప్పుడు ధర్నాలు,రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం,సభలు,సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధమని వాటిని నిర్వహించ కూడదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రేపు ఉదయం వరకు పోలీసులు కౌంటింగ్ అధికారులు సిబ్బంది విధులలో ఉంటారని స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రమైన విఆర్కే కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు, లెక్కింపునకు హాజరు అయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటల్స్, పేలుడు కారణం అయే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. మరియు తనిఖీలు చేసే సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుంది అన్నారు.

# శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంకు రూ. 25,116 విరాళం

**కొడిమ్యాల డిసెంబర్ 02 ( ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో పునః నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన నాంపెల్లి.స్వామి జ్యోతి కుమారులు సృజన్ ప్రశాంత్ మాతృశ్రీ రాజేశ్వరి ల కుటుంబం ఆలయ నిర్మాణానికి "శాశ్వత చందా దారులు"గా 25,116/-(ఇరువై అయిదు వేల ఒక వంద పదహారు) ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారికి తీర్ధ ప్రసాదములు అందజేసి మంగళా శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతల కుటుంబానికి గ్రామస్తుల తరఫున నిర్మాణ కమిటీ తరఫున భక్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదములు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటేయని మీకు డబ్బు లెందుకు దండగ



## తిరిగి డబ్బులు కలెక్ట్ చేస్తున్న నాయకులు

**జమ్మికుంట డిసెంబర్ 02 (ప్రజామంటలు):** గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమకు కచ్చితంగా ఓట్లు పడతాయని భావించిన నాయకులకు ఊహించని విధంగా షాక్ తగిలింది. కొందరు సుదూర ప్రాంతం నుంచి ఓటేయడానికి రాకుండా ఉండడంతో ఓటింగ్ శాతం తక్కువ నమోదు అయింది, దీంతో కంగు తిన్న బూత్ లెవల్ నాయకులు ఓటర్ లిస్ట్ పట్టుకొని ఇండ్లలో తిరుగుతు తాము ఇచ్చిన రూపాయలను తిరిగి కలెక్ట్ చేసే పనిలో పడ్డట్లు సమాచారం. ఓటు వేయని మీకు డబ్బులు ఎందుకు దండగ అంటూ ముఖం మీదనే తిడుతూ మొహమాటం లేకుండా డబ్బులు వసూలు చేస్తున్నారు. దీంతో కంగు తిన్న ఓటర్లు మీరు ఇచ్చిన 500 రూపాయలకు దానికి ఇంకా తిరిగి ఇవ్వాలా అంటూ మొఖం మీదనే తిడుతున్నట్టు గుసగుసలు వినపడుతున్నాయి.

# ఆ గుండెకు ధైర్యం ఎక్కువ....

## ఇక్కడి ప్రజలపై ఆయనకు విశ్వాసం ఎక్కువ

## కెసిఆర్ నమ్మకంపై కార్యకర్తలో భరోసా



**జమ్మికుంట డిసెంబర్ 02 (ప్రజామంటలు):** యుద్ధం మొదలెట్టాక సైన్యం సడలిపోయిన, ఆయుధాలు పదునుతగ్గిన, గుండె బలంతో తిరిగి సైన్యానికి ఊపిరి పోసి యుద్ధాన్ని జయించేవాడే నిజమైన రాజు. సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ పేరుతో అధికారం పోతుంది అని మీడియా ఆగం చేస్తున్నప్పటికీ, లక్షలాది కార్యకర్తలు ఊపిరి బిగపట్టుకుని 3న ఏం జరుగుతుంది అనే ఉత్కంఠలో ఉండగా, 4న కేబినేట్ భేటీ అని చెప్పి కొండంత ధైర్యాన్ని నూరి పోసిన కేసీఆర్. ముచ్చటగా మూడవసారి సీఎం గా ప్రమాణస్వీకారోత్సవానికి ప్రగతిభవన్ ను ముస్తాబు చేయించడం, కొత్త రంగులు వేయించడంతోనే ఆయన లెవెల్ వేరు అని స్పష్టమవుతుంది. పెద్దాయన పెద్దాయనే ఉత్తగనే తెలంగాణ రాలేదు నిజంగా ఉక్కు గుండెనే ఆయనది. ఇప్పుడు 60 లక్షల గులాబీ సైన్యానికి కావాల్సిన దైర్యం ఇదే కదా అని అనుకుంటున్నారు కార్యకర్తలు.

# నేటి ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష






**జగిత్యాల డిసెంబర్ 02 (ప్రజామంటలు):** జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల శాసనసభ ఓట్ల లెక్కింపు ఆదివారం జరగనుండగా వీఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటనలో వెల్లడించారు. సంబంధిత అధికార యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి గావించారని తెలిపారు. ఈవిఎం లెక్కింపు కేంద్రమైన విఆర్కే ఇంజనీరింగ్ కళాశాలలో పూర్తి స్థాయిలో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లు, అత్యవసర సర్వీసుల వారి ఓట్లను లెక్కిస్తారనీ, జగిత్యాల నియోజకవర్గంలో 1,413, కోరుట్లలో 1,121, ధర్మపురిలో 807 పోస్టల్ బ్యాలెట్లు నమోదయ్యాయని తెలిపారు. అత్యవసర సర్వీసులకు సంబంధించిన ఓట్లు జగిత్యా లలో 23, ధర్మపురిలో 9 పోలయ్యాయి. వృద్ధులు, దివ్యాంగులకు సంబంధించిన ఓట్లు 1,121 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. పోస్టల్, అత్యవసర విభాగాల ఓట్ల లెక్కింపు అనంతరం ఈవీఎంల ఓట్లు లెక్కింపు ప్రారంభిస్తారని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి వేరువేరుగా లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రంలో 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. జగిత్యాల నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 19 రౌండ్లలో పూర్తవుతుంది. కోరుట్ల నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 19 రౌండ్లలో పోలింగ్ కేంద్రాల ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ధర్మపురి నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 20 రౌండ్లలో జరుగుతుంది. ప్రతి నియోజకవర్గానికి 25 మంది మైక్రో అబ్జర్వర్లు, 25 మంది సూపర్వైజర్లు, 25 మంది సహాయకులు మరియు 150 మంది సిబ్బంది ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో విధులకు నియమించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే ప్రతి నియోజకవర్గానికి పోస్టల్ బ్యాలెట్లు లెక్కించడానికి 3 టేబుల్స్ ఏర్పాటు చేయడంతో పాటుగా ఈటిపిబిఎస్ ఒకటి చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఎన్నికల పరిశీలకులు మరియు పోటీ చేసిన అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల భద్రతను కట్టుదిట్టంగా భద్రపరచడం జరిగిందని కౌంటింగ్ సంబంధించి వారికి అవసరమైన అన్ని సూచనలు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారిని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# శబరిమల యాత్ర కోసం అయ్యప్ప సన్నిధికి ఆర్టీసీ బస్సు బుక్

## టిఎస్ఆర్టిసి బస్సును బుకింగ్ చేసుకుంటున్న అయ్యప్ప దీక్షాపరులు



**కోరుట్ల డిసెంబర్ 02 (ప్రజామంటలు):** శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం కోరుట్ల ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను నడపనుంది. ఈ నేపథ్యంలో శబరిమలకు వెళ్లేందుకు కోరుట్ల పట్టణానికి చెందిన అయ్యప్ప స్వాములు ఆర్టీసీ బస్సును బుక్ చేసుకున్నట్లు డిపో మేనేజర్ విజయ మాధురి తెలిపారు. ఆడెపు శంకర్ మరియు రాచకొండ శ్రీనివాస్ అయ్యప్ప గురు స్వాములకు ఆర్టీసీ అందిస్తున్న సేవల గురుంచి వివరించగా వీరిరువురు వారి బృందం కొరకు 36 సీట్లు గల సూపర్ లగ్జరీ సర్వీసును శబరిమల యాత్ర కోసం బస్సును బుక్ చేసుకున్నారని సురక్షితమైన ప్రయాణం కోసం అయ్యప్ప దీక్షాపరులు ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకొని సంస్థ అభివృద్ధికి సహకరించాలని డిపో మేనేజర్ విజయ మాధురి కోరడం జరిగింది. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పూల్ సింగ్ నాయక్, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్, మెకానిక్ పండిత్ లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలి.. తలసాని గెలవాలి...

## దర్గాలో మైనార్టీ నేతల ప్రార్థనలు



**సనత్‌నగర్ డిసెంబర్ 02 (ప్రజామంటలు):** రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, సనత్ నగర్ ఎమ్మెల్యేగా తలసాని శ్రీనివాస యాదవ్ మూడోసారి గెలిచి, హ్యాట్రిక్ సాధించాలని వేడుకుంటూ బన్సీలాల్ పేట కు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు నాంపల్లి లోని యూసుఫ్ బాబా దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. డివిజన్ మైనార్టీ నాయకులు మహ్మద్ అబ్బాస్, షేక్ సల్మాన్, మహ్మద్ జుబేర్, అజార్, షేక్ షౌకాత్, షేక్ ముజీబ్ పాల్గొన్నారు.

# కౌంటింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం

## పటిష్ట బందోబస్తు.. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్

## సీసీ కెమెరాలు ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ



**జగిత్యాల డిసెంబర్ 02 (ప్రజామంటలు):** శాసనసభ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ నిర్వహణకు భద్రత పరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణకు పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక పద్మనాయక ఫంక్షన్ హాల్లో శాసనసభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి చేయవలసిన విదుల పై బ్రీఫింగ్ కార్యక్రమని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియను పటిష్టమైన ప్రణాళిక, క్రమశిక్షణతో పనిచేయడం వల్ల ఎలాంటి రీపోలింగ్ లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించామని దీనికి సహకరించిన అధికారులకు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. విధుల్లో ఎటువంటి అలసత్వం ప్రదర్శించ వద్దన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా ప్రశాంతంగా ముగిసేలా నిబద్దతతో విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం కౌంటింగ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. ట్రాఫిక్ డైవర్షన్ పై అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ప్రభాకర రావు, భీమ్ రావ్, జనార్ధన్ రెడ్డి, డిఎస్పి వెంకట స్వామి, రవీంద్ర రెడ్డి, సి.ఐ. లు, ఎస్.ఐ. లు, వివిధ జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జలమండలికి పీఆర్ఎస్ఐ నేషనల్ 2023 అవార్డు

## వరుసగా నాలుగో సారి నేషనల్ అవార్డు కైవసం

## ఓవరాల్ గా ఈ ఏడాది అయిదో పురస్కారం

## హర్షం వ్యక్తం చేసిన ఎండీ దానకిశోర్



**హైదరాబాద్ డిసెంబర్ 02 (ప్రజామంటలు):** జలమండలికి ఈ ఏడాది మరో పురస్కారం వచ్చింది. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) నేషనల్ అవార్డు-2023 జలమండలి గెలుచుకుంది. పీఆర్ఎస్ఐ నిర్వహించిన ఇంటర్నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఫెస్టివల్-2023 లో "కాఫీ టేబుల్ బుక్" కేటగిరీలో రెండో బహుమతి లభించింది. ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్, ఎన్టీపీసీ, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (ఐఐఎం), ఇతర మల్టీనేషనల్ కంపెనీలతో పోటీ పడి అవార్డును దక్కించుకుంది. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమం నవంబరు 27న దిల్లీలో జరిగింది. ఈ పురస్కారం రావటంపై మేనేజింగ్ డైరెక్టర్ దానకిశోర్ హర్షం వ్యక్తం చేశారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జలమండలి పీఆర్వో సుభాష్ కడారి పురస్కారాన్ని ఎండీకి శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందించారు.

## గతేడాది రెండు పీఆర్ఎస్ఐ అవార్డులు:

గతేడాది సైతం పీఆర్ఎస్ఐ నిర్వహించిన పలు పోటీల్లో జలమండలికి రెండు అవార్డులు దక్కాయి. వివిధ కేటగిరీల్లో నిర్వహించిన పోటీల్లో.. ఉత్తమ కమ్యునికేషన్ క్యాంపెయిన్, ప్రజా అవగాహన విభాగాల్లో జలమండలి మొదటి, మూడో బహుమతి గెలుచుకుంది. జలమండలి పీఆర్ఎస్ నేషనల్ అవార్డు గెలుచుకోవడం వరుసగా ఇది నాలుగోసారి కావడం విశేషం.

## ఈ ఏడాది అయిదో అవార్డు:

కాగా జలమండలి ఈ ఏడాది ఇప్పటికే 4 అవార్డులు గెలుచుకుంది. మార్చి 18 న వరల్డ్ వాటర్, మే 1న ఉత్తమ యాజమాన్య, జులై 5 న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ), ఆగస్టు 1 న గ్లోబల్ ఇన్నోవేషన్ ఇన్ వాటర్ టెక్నాలజీ - 2023 అవార్డులు వచ్చాయి. అవార్డుతో మొత్తం జలమండలి ఈ ఏడాది 5 పురస్కారాల్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ కార్యక్రమంలో ఓఎస్టీ మనోహరాచారి, ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ పీఆర్వో మధుసూదన్ పాల్గొన్నారు.

prajamantalau daily pages (03-12)_times of varha main (13-2).qxd 12/3/2023 5:03 AM Page 5



# అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా



### జగిత్యాల జిల్లా కేంద్రంలో వాహనాల మళ్లింపు

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**జగిత్యాల డిసెంబర్ 02 (ప్రజామంటలు):** నేడు డిసెంబర్ 3న విఆర్కె కళాశాల యందు అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ గలదు. కావున ఉదయం 6:00 గంటల నుండి ఎన్నికల కౌంటింగ్ ముగిసే వరకు జనరల్ ట్రాఫిక్ మరియు సామాన్య ప్రజలకు ఈ రోడ్డు మార్గం నుండి అనుమతించబడదు. ఈ సందర్భంగా విఆర్కే కాలేజి వెళ్ళే మార్గాల నుండి ప్రవేశం లేదు. కరీంనగర్ నుండి జగిత్యాలకు వచ్చే వాహనాలను నూకపల్లి ఎక్స్ రోడ్ వద్ద మళ్లింపు చేసి రామన్నపేట, పోతారం మీదుగా జగిత్యాలకు దారి మళ్లించడం జరుగుతుంది. జగిత్యాల నుండి కరీంనగర్ కు వెళ్లే భారీ వాహనాలను ధరూర్ బైపాస్ మీదుగా గొల్లపల్లి, ధర్మారం కు దారి మళ్లించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జగిత్యాల నుండి కరీంనగర్ కు వెళ్లే ఇతర వాహనాలను నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ మీదిగా మల్యాల ఎక్స్ రోడ్ కు వాహనాలను దారి మళ్లించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ సంబధించిన విధులు నిర్వహణ కోసం వచ్చే వాహనాదారులు తమకు కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే తమ వాహనాలను పార్కింగ్ చేయగలరని తెలిపారు.

# కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి, కేంద్రాల పరిశీలన

### వివిధ పార్టీల రాజకీయ నాయకులకు అవగాహన

### కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా



**భూపాలపల్లి ప్రతినిధి డిసెంబర్ 02 (ప్రజామంటలు):** 2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా భూపాలపల్లి నియోజకవ ర్గంలో ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పరిశీలించారుఅనంతరం రేపు జరగబోయే కౌంటింగ్ గురించి వివి ధ రాజకీయ పార్టీల నాయకులకు అవ గాహన, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ని ర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎ న్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ....నవంబర్ 30వ న రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియో జక వర్గం వ్యాప్తంగా 317 పోలింగ్ కేం ద్రాలు ఏర్పాటు చేయగా 2,24,432 ఓట్లు పోలైనాయని 82.02 శాతం పోలిం గ్ నమోదైందనీ తెలిపారు.రేపు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం లో ఎన్నికల కౌంటింగ్ జరగనుందని ఎ లక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు కౌంటింగ్ కు సంబందించి అన్ని ఏర్పా ట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నా రు. రేపు ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ మొదలవుతుందని మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారని దా దాపు 1345 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు రా గా 3 టేబుల్స్ ఏర్పాటు చేసి వాటిని లె క్కించడం జరుగుతుందని. అనంతరం ఉదయం 8:30 నుండి ఈవీఎంల ద్వా రా నమోదైన ఓట్లను లెక్కించడం జరు గుతుందని తెలిపారు.ఎన్నికల కౌంటింగ్ హాల్ లో 14 టేబుల్స్ ఏర్పాటు చేసి 23 రౌండ్ల లో ఓట్ల లెక్కింపు జరుపుతారని ప్రతి టేబుల్ దగ్గర ముగ్గురు అధికారు లను ఒక మైక్రో అబ్జర్వర్ ను నియమిం చడం జరిగిందని వీరితోపాటు కౌంటింగ్ హాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవ డానికి ఎన్నికల కమిషన్ నియమించిన ఎన్నికల అబ్జర్వర్ పరిశీలిస్తారని తెలి పారు.అభ్యర్థులకు, కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేకమైన చాంబర్ ఏర్పాటు చేయ డం జరిగిందని అభ్యర్థులు, కౌంటింగ్ ఏ జెంట్లు అక్కడి నుండి కౌంటింగ్ విధా నాన్ని పరిశీలించవచ్చని అన్నారు ఉదయం 7 లోపు అందరూ చేరుకోవా లని ఆ తరువాత ఎవరిని లోనికి అను మతంచలేమని తెలిపారు.కౌంటింగ్ లో రౌండ్ పూర్తవుగానే కౌంటింగ్ ఏజెంట్ల సంతకం, రిటర్నింగ్ ఆఫీసర్ సంతకం తీసుకొని మీడియాకు రిలీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.మీడియా కోసం ప్రత్యేకమైన మీడియా గ్యాలరీ ఏర్పాటు చేయడం జరిగిందని ఎప్పటి కప్పుడు కౌంటింగ్ రౌండ్ లకు సంబం ధించిన సమాచారం మీడియాకు తెలి యపరచడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ హాల్లోకి సెల్ ఫోన్లు కానీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు కానీ , ఇతర వస్తువులు గాని అనుమతించడం లేదని తెలిపారు. కౌంటింగ్ హాల్లో ఇలాంటి అవాం ఛనీయ సంఘటన జరగకుండా కేంద్ర బలగాలతో మూఢంచల భద్రత ఏర్పా టు చేయడం జరుగుతుందన్నారు. సీసీ టీవీ ల ద్వారా కౌంటింగ్ హాల్లో జరుగు తున్న వ్యవహారాన్ని నిరంతరం ఎలక్షన్ కమిషన్ అధికారులు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్. వెంకటేశ్వర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రమాదేవి, ఎన్నికల నోడల్ అధికారులు, కౌం టింగ్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తుల్జా భవానీ సన్నిధిలో బీఆర్ఎస్ నేతల పూజలు..



**సనత్ నగర్ డిసెంబర్ 02 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట కు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కుమార్ యాదవ్, రాజేందర్ లు శనివారం మహారాష్ట్ర లోని తుల్జాపూర్ క్షేత్రానికి వెళ్ళి, అక్కడి శ్రీతుల్జా భవానీ ఆలయాన్ని సందర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని, సనత్ నగర్ అభ్యర్థి తలసాని శ్రీనివాస యాదవ్ భారీ మెజార్టీతో గెలవాలని అమ్మవారి సన్నిధిలో పూజలు చేశారు.

## కారు ఢీ కొని వ్యక్తి మృతి



**మల్లాపూర్ డిసెంబర్ 02 (ప్రజామంటలు):** మొగిలిపేట గ్రామానికి చెందిన అలిశెట్టి చంద్రప్రకాష్ (తండ్రి రామస్వామి) 30 వయసు అనునతడు తేదీ 01.12.2023 రోజు సాయంత్రం మూడున్నర గంటల సమయంలో మెట్ పల్లి నుంచి తన యొక్క మోటార్ సైకిల్ పై మొగిలిపేటకు వెళ్తుండగా మార్గమధ్యలో ముత్యంపేట గ్రామ శివారులోని రైతు వేదిక వద్దకు చేరుకునే సరికి అతనికి ఎదురుగా టీఎస్ 2 హెచ్ 9222 నెంబర్ గల కారును దాని డ్రైవర్ అయిన బాల్య శివాజీ తండ్రి గంగారాం అనునతడు తన కారును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి చంద్ర ప్రకాష్ యొక్క మోటార్ సైకిల్ కు టక్కరివ్వగా చంద్రప్రకాష్ కు కాళ్లకు మరియు చాతి భాగంలో బలమైన గాయాలు అయినాయి. కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలవగా ముగ్గురిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చంద్ర ప్రకాష్ కు సీరియస్ గా ఉండడంతో కరీంనగరుకు తీసుకెళ్లగా అక్కడ చంద్ర ప్రకాష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినాడు. ఈ విషయం మీద చంద్రప్రకాష్ యొక్క తల్లి అలిశెట్టి మల్లవ్వ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేయనైనది అని ఎస్సై నవీన్ తెలిపారు.

## మంచిర్యాల జిల్లా ఇందారంలో ఇద్దరు మావోయిస్టుల అరెస్టు



**మంచిర్యాల డిసెంబర్ 02 (ప్రజామంటలు):** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామ సమీపంలోని మాజీ మావోయిస్టు ఇంటిలో తలదాచుకున్న ఇద్దరు మావోయిస్టులను పోలీస్ అధికారులు శనివారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. గత 6 నెలల నుంచి మావోయిస్టులు మంచిర్యాల జిల్లాలో సంచరిస్తున్నట్టుగా నిఘా వర్గాలు అనుమానించాయి. శనివారం ఇందారం ఓవర్ బ్రిడ్జి సమీపంలోని ఒక మాజీ మావోయిస్టు ఇంటిలో వారు ఉన్న విషయాన్ని తెలుసుకున్న నిఘా వర్గాలు ఆ ఇంటిని చుట్టిముట్టారు. వారి వద్ద ఆత్మ రక్షణ కోసం ఉంచుకున్న ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న ఇద్దరు మావోయిస్టులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఈ క్రమంలోనే వైద్య చికిత్స కోసం వచ్చినట్టు తెలిసింది.

## ప్రపంచ కళా సాహిత్య ఉత్సవాలకు కల్వల రాజశేఖర్ రెడ్డి కి ఆహ్వానం





**చిగురుమామిడి డిసెంబర్ 02 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, గాయకుడు కల్వల రాజశేఖర్ రెడ్డి కి అరుదైన గౌరవం లభించింది. ప్రముఖ సాహితీ సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము లోని తూర్పు గోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో డిసెంబర్ 16,17 నిర్వహిస్తున్న 30 గంటల సాహితీ ఉత్సవాలకు ప్రత్యేక ఆహ్వానం అందింది. ఇట్టి కార్యక్రమానికి ఆహ్వానం అందించిన శ్రీశ్రీ కళావేదిక సంస్థ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, నిర్వాహకులైన కొల్లి రమాపతి, కట్ల భాగ్యలక్ష్మి లకు కవి రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇంతటి మహోన్నత కార్యక్రమానికి కల్వల రాజశేఖర్ రెడ్డి కి ఆహ్వానం అందిన శుభసందర్భంగా ఉప సర్పంచ్ మల్లిఖార్జున్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రకళ రాంగోపాల్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి రంగారెడ్డి, ఉపాధ్యక్షులు సింగిరెడ్డి స్వామిరెడ్డి,నాయకులు కల్వల సంపత్ రెడ్డి, కల్వల రాజేశ్వర్ రెడ్డి,వడ్లకొండ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు దారవేని మొండయ్య, రావుల సువర్ణ చారి, సింగిరెడ్డి శంభు రెడ్డి, సింగిరెడ్డి బాల్ రెడ్డి, సింగిరెడ్డి రవిందర్ రెడ్డి, సింగిరెడ్డి మధుసుధన్ రెడ్డి, సింగిరెడ్డి రాజిరెడ్డి, కల్వల చంద్రారెడ్డి, కల్వల రాజు, గట్టు సంపత్, దేవునుగూరి సదానందం, బత్తిని రాజు, సొసైటీ అధ్యక్షులు మంద శ్రీనివాస్, జెల్ల కుమార్, నరాల రాజయ్య, బొమ్మగాని మధుసుధన్, మంద చంద్రయ్య, దేవునుగూరి రాజ్ కుమార్, గందె రమేశ్ తదీతరులు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ సర్పంచ్ సన్నీల్ల వెంకటేశ్ మాట్లాడుతూ.... తన అక్షరాలతో కవన రంగంలో దూసుకుపోతూ తన గళంతో సమాజాన్ని ప్రేరేపిస్తూ పాటలు, పద్యాలు, కవిత్వాలు రాస్తూ ముందుకు వెళ్తుండడం శుభసూచకం అన్నారు. తన రంగంలో మరింత ముందుకు వెళ్లడానికి గ్రామస్తుల ప్రోత్సాహం తప్పకుండా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఎన్నికల కౌంటింగ్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

### మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ డిసెంబర్ 02 (ప్రజామంటలు):** హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కౌంటింగ్ ఏజెంట్ల తో శనివారం హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏజెంట్లకు పొన్నం కౌంటింగ్ ప్రక్రియ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కార్యకర్తలు రేపు జరగబోయే ఎన్నికిల ప్రక్రియలో కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో మంజులక్క, 7 మండలాల పార్టీ అధ్యక్షులు, సీపీఐ పార్టీ నాయకులు, కౌంటింగ్ ఏజెంట్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాక్ గార్డెన్ లో మాజీ సీఎం మర్రి చెన్నారెడ్డి వర్ధంతి



**సనత్ నగర్ డిసెంబర్ 02 (ప్రజామంటలు):** మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ మర్రి చెన్నారెడ్డి 27వ వర్ధంతి ని శనివారం ఇందిరా పార్కు రాక్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మాజీ మంత్రి, చెన్నారెడ్డి తనయుడు మర్రి శశిధర్ రెడ్డితో కలసి చెన్నారెడ్డి సమాధిని దర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రిగా మర్రి చెన్నారెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మర్రి రవీందర్ రెడ్డి, పురూరవరెడ్డి, కార్పొరేటర్ కొంతం దీపిక, నాయకులు దయానంద్, గుంటి సత్యనారాయణ, సురేశ్, రాజు పాల్గొన్నారు.

# ధర్మపురి ఓటరు ఎవరిని కరుణించేనో?

### నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి డిసెంబర్ 02 (ప్రజామంటలు):** జిల్లా లోనే అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న ధర్మపురి (ఎస్సీ) నియోజక వర్గంలో జరిగిన 4వ సాధారణ ఎన్నికలో ఓటర్లు ఎవరిని ఆదరించనున్నారో అన్న అంశం ప్రస్తుత ఎన్నికల ప్రధాన, విస్తృత చర్చనీయాంశమైంది. మావోయిస్టు అగ్రనేత గణపతి స్వంత ఇలాకాగా, రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు కలిగి, ధర్మపురి మండలంలోని మారుమూల గ్రామం బుగ్గారం పేరుతో గత ఎన్నికలలో మన గలిగిన నియోజకవర్గం, నియోజక వర్గాల పునర్విభజనలో భాగంగా తన ముఖ చిత్రాన్ని సంపూర్ణంగా మార్చుకున్నది. ఎంతో రాజకీయ చైతన్యం కలిగిన బుగ్గారం అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్లు పార్టీల కన్నా అభ్యర్థుల, అంశాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వగా, ఇక్కడి ఓటరు నాడిని పసిగట్టడం తలపండిన రాజకీయ మైన మేధావులకు కూడా సాధ్యంకాదని చాలాసార్లు రుజు వైంది. ఈక్రమంలో పునర్వి భజన ప్రక్రియ కార్యరూపం దాల్చి, బుగ్గారం తన స్వరూ పాన్ని, నామాన్ని కోల్పోయి, ధర్మపురి నియోజకవర్గ నామాం కితయై, షెడ్యూల్డు కులాల కేటగిరీకి రిజర్వు చేయబడుతూ, సమూల మార్పును పొంది, ధర్మారం, పెగడపెల్లి, గొల్లపెల్లి, వెల్గటూరు, నూతన ఎండపెల్లి, ధర్మపురి, బుగ్గారం సంపూర్ణ మండలాలతో రూపాన్ని సంతరించు కున్నది. ధర్మపురి పేరుతో నూతన నియోజకవర్గం రూపు దిద్దుకోవడం, షెడ్యూల్డు కులాల కేటగిరీకి రిజర్వు చేయబడడంతో సంబంధిత వర్గాలకు చెందిన అభ్యర్థులు ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. గత మూడు సాధారణ, ఒక ఉప ఎన్నికతో కలిపి ప్రస్తుతం అయిదవ సారి ధర్మ పురికి జరుగుతున్న ఎన్నికలలో పాతకాపులైన కొప్పుల, అడ్లూరిలే తిరిగి ప్రత్యర్థులుగా తలపడ్డారు. తెరాస అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ పై మొదటి సాధారణ ఎన్నికలో, 1484 ఓట్ల తేడాతో, తరువాత ఈశ్వర్ రాజీ నామా కారణంగా జరిగిన ఉప ఎన్ని కలలో ఈశ్వర్,



లక్ష్మణ్ కుమార్ పైనే 58,891ఓట్ల తేడాతో, 2014 సాధారణ ఎన్నికలో 18,612, 2018లో 441ఓట్ల స్వల్ప ఓట్ల అంతరం తో గెలుపొందారు.

### ఈసారి కొప్పుల, అడ్లూరి లే ప్రధాన ప్రత్యర్థులై తిరిగి రంగంలో దిగారు.

రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వ్యక్తిగతంగా తాను చేసిన ప్రజా సేవ, బలమైన పార్టీ క్యాడర్ తో ఈశ్వర్. ప్రభుత్వంపై వ్యతిరేకత, స్థానిక అపరిష్కృత సమస్యలు, యువత మద్దతు, స్థానిక నాయకత్వాలపై అసమ్మతి, వ్యతిరేకత, నాలుగు



సార్లు ఓటమి పాలైన సానుభూతి ప్రచారాస్త్రాలుగా అడ్లూరి విస్తృత ప్రచారం గావించారు. రాజకీయ చైతన్యం కలిగి, ప్రస్తుత పరిస్థితులపై అవగాహన ఉండి, తమ అంతరంగాన్ని త్వరగా బహిర్గతం చేయని, పార్టీలకు గాక వ్యక్తులకు, ప్రత్యేక అంశాలకే ప్రాధాన్యినిచ్చే ఇక్కడి ఓటర్లు ఎవరిని ఆదరించారో, ఎవరికి మద్దతు తెలిపారో, ఎవరిని దరి చేర్చనున్నారో ఆదివారం నాటి ఓట్ల లెక్కింపు ఫలితాలు స్పష్టం చేయనున్నాయి.

prajamantalau daily pages (03-12)_times of varha main (13-2).qxd 12/3/2023 5:03 AM Page 6



# శ్రీలీల ఇప్పుడు ఓ బిజీ స్టార్

### ఆమె టైమ్ ఇస్తే చాలనకుంటున్నాం

### నటుడు నితిన్ సంచలన వ్యాఖ్యలు



శ్రీలీల ఇప్పుడు టాలీవుడ్ లో ఒక సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది, దానికితోడు ఆమె వరస సినిమాలు ఒప్పుకుంటోంది. అందువలన ఆమె చాలా బిజీ అయిపోవటమే కాకుండా, ఒక సినిమాకి ఒకరోజు కాదు, కొన్ని గంటలు కేటాయిస్తే అదే పెద్ద విషయం అన్నట్టుగా అయిపోయింది. ఇదే విషయాన్నీ నటుడు నితిన్ కూడా చెపుతున్నాడు. నితిన్, శ్రీలీల జంటగా 'ఎక్స్‌ట్రా-ఆర్డినరీ మ్యాన్' సినిమా డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. వక్కంతం వంశిదీనికి దర్శకుడు, నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి నిర్మాత. శ్రీలీలతో చేస్తున్నప్పుడు మీకు ఎంటువంటి ఛాలెంజ్ ఎదురైంది అని నితిన్ ని అడిగితే, అతని సమాధానం అందరికీ నవ్వు తెప్పించింది. ఆమె మా సినిమాకి ఎన్ని గంటలు కేటాయిస్తుంది, షూటింగ్ కి ఎప్పుడు వస్తుంది అనేదే పెద్ద ఛాలెంజ్ అని సమాధానం చెప్పాడు నితిన్. 'ఆమె డేట్స్ ఇస్తే చాలు అదే మాకు ఛాలెంజ్. ఒకవేళ డేట్స్ ఇచ్చినా ఎన్నిగంటలు ఇస్తుంది రెండు గంటలా, మూడు గంటలా, ఒకవేళ రెండు గంటలు మాత్రమే మా షూటింగ్ కి కేటాయిస్తుంది అని తెలిస్తే, ఆ రెండు గంటలకి సరిపడా ఎటువంటి సన్నివేశాలు రాసుకోవాలి, దానికి ఎలా ప్రిపేర్ అవ్వాలి అన్నదే మా ఛాలెంజ్,' అని నితిన్ సెటైరికల్ గా చెప్పాడు. ఆమె డాన్సులు చాలా బాగా చేసిందని, అందుకోసం తాను కూడా బాగా డాన్సులు చెయ్యాల్సి వచ్చిందని చెప్పాడు నితిన్. 'ఆమె డాన్సులకి నేను మ్యాచ్ అయ్యేట్టు చెయ్యాలి అంటే నేను కూడా కొంచెం ప్రిపేర్ అవ్వాలి కదా, లేదంటే ఏంటి నితిన్ డాన్సుల్లో వెనక పడ్డాడు అని మీరే అంటారు, అందుకని ఆమె డాన్సులకి మ్యాచ్ అయ్యేట్టు నేను కూడా డాన్సులు చేసాను,' అని చెప్పారు నితిన్. మరి శ్రీలీల డేట్స్ అంత ఇబ్బందిగా వుండి, ఆమె దొరకడమే కష్టం అనుకున్నప్పుడు ఆమెనే మళ్ళీ నితిన్ తదుపరి సినిమాలో కూడా పెట్టుకున్నారు ఎందుకు? ఆ సినిమాలో ముందు రష్మిక అనుకున్నారు, కానీ ఆమె తేదీలు ఇవ్వడం కష్టం అయిందని, శ్రీలీలని పెట్టుకున్నారు, ఈమె కూడా చాలా బిజీ అయిపోయింది అంటున్నారు కదా, అన్నదానికి నితిన్ సమాధానం వింటే షాక్ అవుతారు. 'అప్పుడు మా 'ఎక్స్‌ట్రా-ఆర్డినరీ మ్యాన్' దర్శకుడుకి కూడా చెప్పాము, వినలేదు, అనుభవించాం, అలాగే నా రాబోయే సినిమా దర్శకుడు వెంకీ కి కూడా చెప్పాము, అతను కూడా వినిపించుకోలేదు, మేము అనుభవించిన బాధ అతను కూడా అనుభవిస్తే అప్పుడు తెలుస్తుంది,' అని నితిన్ సమాధాం ఇచ్చి, అందరినీ నవ్వించాడు.



కార్తీక మాసంను పురస్కరించుకొని జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ పౌలస్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, జగిత్యాల ఎమ్మెల్యే సతీమణి సంజయ్ రాధిక వారి కుటుంబ సభ్యులు.



జగిత్యాల పట్టణంలో పట్టపగలే చోరీ. వాణీ నగర్ కు చెందిన జిల్లా ప్రకాష్ మధ్యాహ్నం తమ ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లి వచ్చేసరికి ఇంటి వెనుక గల తలుపులు తాళం పగులగొట్టి బీరువాలో వున్న బంగారం, రూ.13 వేల నగదు ఎత్తుకెళ్లిన దొంగలు



మల్లాపూర్ మండల్ మొగిలిపేట గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన అలిశెట్టి చంద్ర ప్రకాష్ డిసెంబర్ 2న రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. అతనికి ఇద్దరు అమ్మాయిలు. విషయం తెలిసిన బిజెపి గ్రామ నాయకులు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపి రూ.10,000ల సహాయం చేశారు. పాల్గొన్న బిజెపి నాయకులు గోల్కొండ ప్రవీణ్, మోకు రాజేందర్, మిట్టపల్లి మహేష్ తదితరులు

## లోటస్ పాండ్ విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర







**జమ్మికుంట డిసెంబర్ 02 (ప్రజామంటలు):** జమ్మికుంట పట్టణంలోని లోటస్పాండ్ స్కూల్ విద్యార్థులు ఒకటో తరగతి రెండవ తరగతి విద్యార్థులు సుమారు 60 మంది హనుకొండలోని కాకతీయ జూ పార్క్ కి విజ్ఞాన విహారయాత్రకు పాఠశాల యాజమాన్యం తీసుకెళ్లారు. కాగా ఈ సందర్భంగా కాకతీయ జూ పార్కులోని వివిధ పక్షులను జంతువులను విద్యార్థులు విక్షించ డంతో అనదించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు మానసిక వికాసానికి విజ్ఞాన విహారయాత్రలు ఎంతో తోడ్పడతాయని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం పార్కులో ఆటల పోటీలు పాటలు పోటీలు నిర్వహించి విద్యార్థులకు ఆహ్లాద వాతావరణాన్ని కల్పించారు. ఇలాంటి విజ్ఞాన విహారయాత్రలు లోటస్ పాండ్ పాఠశాలలో ప్రతి సంవత్సరం క్లాసుల వారీగా నిర్వహిస్తామని ప్రతి శనివారం హైస్కూల్ విద్యార్థులకి విజ్ఞాన విహారయాత్ర ఉంటుందని పాఠశాల కరస్పాండెంట్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు అన్నారు. డైరెక్టర్ శ్రీనివాస్ రావు ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## నేడు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు, వేడుకలకు అనుమతి లేదు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**భీమదేవరపల్లి/ హనుమకొండ డిసెంబర్ 02 (ప్రజామంటలు):** నేడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, వేడుకలకు అనుమతులు లేవని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలుబడుతున్న నేపథ్యంలో ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ ఆమలులో ఉంటుందని అన్నారు. కాబట్టి ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, వేడుకలను నిర్వహించుకోరాదని అన్నారు. బాణాసంచా కాల్చుడం, డిజే, ద్విచక్ర వాహన ర్యాలీలు, ఇతర ర్యాలీలతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, గుంపులు తిరగడం నిషేధమని హెచ్చరించారు. ముఖ్యంగా ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలతో పాటు ఓటమి పాలైన పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం సమన్వయంతో వ్యవహరిస్తూ పోలీసులకు పూర్తి సహకారాన్ని అందించాలిసిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.



## ఉమ్మడి రాష్ట్రంలో చెన్నారెడ్డి సేవలు మరవలేనివి...

### మాజీ సీఎం మర్రి చెన్నారెడ్డి 27వ వర్ధంతి



**సనత్ నగర్ డిసెంబర్ 02 (ప్రజామంటలు):** మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ మర్రి చెన్నారెడ్డి 27 వ వర్ధంతి ని శనివారం ఇందిరాపార్కు రాక్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. మర్రి చెన్నారెడ్డి ఫౌండేషన్ ( ఎం.సీ.ఆర్.ఎఫ్ ) ఛైర్మన్, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ మెంబర్ మర్రి ఆదిత్యారెడ్డి పార్టీ శ్రేణుల తో కలసి చెన్నారెడ్డి సమాధిని దర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రిగా మర్రి చెన్నారెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. భౌతికంగా ఆయన మన మద్యలో లేనప్పటికీ, ఆయన చూపిన మార్గాన్ని ఎప్పటికీ మరవలేమని, ఆయన సామాన్యుల మదిలో ఎప్పటికీ సజీవంగా ఉంటారని ఆదిత్యారెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ఎన్. విఠల్, మనోజ్, శివ్ లాల్, శైలేష్ గౌడ్, ఇబ్రహీం, కృష్ణ, రజిని, అడ్డు, నారాయణ, నవీన్, సోహెల్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం త్రికుటేశ్వర ఆలయంలో మహా మృత్యుంజయ హెూమం

### సత్యనారాయణ వ్రతం





**భీమదేవరపల్లి డిసెంబర్ 02 (ప్రజామంటలు):** మండలంలోని అతి ప్రాచీన త్రికుటేశ్వర ఆలయంలో శనివారం సామూహిక మహా మృత్యుంజయ హెూమము, సత్యనారాయణ వ్రతం కార్యక్రమాలు ఆలయ కమిటీ, శ్రీ సిద్దేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అతి ప్రాచీనమైన త్రికూటేశ్వర ఆలయంలో కొలువైన మహా మృత్యుంజయ స్వామి ఆలయం కొన్ని వందల సంవత్సరాల క్రితం నుంచి పూజలకు నోచుకోకుండా పోయింది. మూడు సంవత్సరాల క్రితం శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్దేశ్వర్ మహారాజ్ సిద్ధాశ్రమ పీఠాధిపతి ఆలయాన్ని దర్శించి ప్రతినిత్యం పూజలు నిర్వహించవలసిందిగా స్థానికులకు సూచించారు. అందులో భాగంగా గత మూడు సంవత్సరాల నుండి స్వామివారి పూజలు కొనసాగుతున్నాయి. అదేవిధంగా ప్రతి పంచమికి మహామృత్యుంజయ హెూమము వచ్చే భక్తులకు అన్న ప్రసాద వితరణములు జరుగుతున్నాయి. కార్తీక మాసం లో వచ్చే పంచమి రోజున సామూహిక సత్యనారాయణ వ్రతము, అన్నదాన కార్యక్రమాన్ని సిద్దేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీలు ఏనుగు వెంకట సురేందర్ రెడ్డి, కొండ్రాజ్ ప్రవీణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు ఏనుగు ధర్మారెడ్డి ఏనుగు బాపురెడ్డి, ఏనుగు శ్రీనివాసరెడ్డి, పూరడి జైపాల్ రెడ్డి, చక్రపాణి, హెూమం అన్నదాన దాతలు గూటం కృష్ణకర్ రెడ్డి కవిత, మద్ది సురేందర్ రెడ్డి అర్చన, కొంగండ కుమారస్వామి మాధవి, ముచ్చె అచ్చిత్ రెడ్డి శ్వేత, గోలి శ్రీనివాస్ రజిని లు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్టు బహుకరణ



**కోరుట్ల డిసెంబర్ 02 (ప్రజామంటలు):** లియో క్లబ్ మల్టిపుల్ ప్రెసిడెంట్ లయన్ గుంటుక రవిరాజ్ జన్మదిన సందర్భంగా కోరుట్ల పట్టణంలోని మార్కండేయ వీధి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల కొరకు సుమారు 10 వేల రూపాయలు విలువ గల ఆట వస్తువులు క్రికెట్ కిట్టు మరియు ఇతరత్రా ఆట వస్తువులు తన స్వంతముగా బహూకరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో లియో క్లబ్ మల్టిపుల్ ప్రెసిడెంట్ గుంతుక రవిరాజ్, కోరట్ల లయన్స్ క్లబ్ ట్రేసరర్ కొండబత్తిని అనంత కృష్ణ ప్రసాద్, క్లబ్ నాయకులు మంచాల జగన్, గుంటుక మహేష్ మరియు పాఠశాల ఉపాద్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రేపు మద్యం దుకాణాలు, బార్లు, కల్లు డిపోలు బంద్

### జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీధర్



**జగిత్యాల డిసెంబర్ 02 (ప్రజామంటలు):** జిల్లాలో శాసన సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని మద్యం దుకాణాలు మూసి ఉంచాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీధర్. హెచ్చరించారు.



జగిత్యాల జిల్లా ధర్మపురిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంఘనభట్ల దినేష్ తల్లి మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలిపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

# సిల్క్ స్మిత జీవితంపై మరో సినిమా

**ది అన్‌టోల్డ్ స్టోరీ పేరుతో తాజాగా చిత్రనిర్మాణం**




గ్లామర్ డాల్‌గా వెండితెరపై ఓ వెలుగు వెలిగారు సిల్క్‌స్మిత అలనాటి స్టార్ హీరోలతో ఎన్నో ఐటెమ్ సాంగ్స్‌లో నటించారు. పలు చిత్రాల్లో కీలక పాత్రలు పోషించారు. వృత్తిపరంగానూ, వైవాహిక జీవితంలోనూ చేదు సంఘటనలు ఎదుర్కొన్న ఆమె 1996 సెప్టెంబర్ 23న ఆత్మహత్య చేసుకున్నారు. జీవితంలో ఎన్ని సవాళ్లను ఎదుర్కొన్నారు. చివరకు వాటిని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె జీవితం ఆధారంగా బాలీవుడ్‌లో 'డర్టీ పిక్చర్' తెరకెక్కింది. సిల్క్‌స్మితగా విద్యాబాలన్ నటించారు. ఇప్పుడు మరోసారి సిల్క్ జీవిత కథ తెర పై కనిపించనుంది. చంద్రికా రవి ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. జయరామ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. 'సిల్క్ స్మిత.. ది అన్‌టోల్డ్ స్టోరీ' పేరుతో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. శనివారం సిల్క్ స్మిత జయంతిని పురస్కరించుకుని చిత్రబృందం తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో చంద్రిక.. సేమ్ స్మితలాగే కనిపించారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కు తోన్న ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. చంద్రికా రవి 'వీర సింహారెడ్డి' చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్‌లో కనిపించి మెప్పించారు.

# ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ నుంచి

**ఒలే ఒలే పాపాయి'సాంగ్ విడుదల**

టాలీవుడ్ హీరో నితిన్ నటిస్తున్న తాజా చిత్రం 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోండగా.. సీనియర్ హీరో రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డిసెంబరు 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన టీజర్ ట్రైలర్‌లు అభిమానులను ఇంప్రెస్ చేస్తున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ మాస్ సాంగ్ వదిలారు. ఈ మూవీ నుంచి 'ఒలే ఒలే పాపాయి' అంటూ సాగే మాస్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాటను రామ్ మిర్యాల, ప్రియ ఆలపించగా.. హ్యారిస్ జయరాజ్ సంగీతం అందించాడు. జానీ మాస్టర్ డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు. ఇక ఈ పాటకు సంబంధించి ఫుల్ సాంగ్‌ను డిసెంబర్ 4న విడుదల చేయనున్నారు. కామెడీ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. యాంగ్రీ యంగ్ మ్యాన్ డాక్టర్ రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నితిన్ హోం బ్యానర్ శ్రేష్ఠ్ మూవీస్‌పై సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ మూవీలో నితిన్ స్మగ్లర్‌గా కనిపించనున్నట్టు సమాచారం.

# కనగరాజ్ నిర్మాణంలో ఫైట్ క్లబ్

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ఐ 'జి స్క్వాడ్' అనే పేరుతో తన సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రొడక్షన్ హౌస్ నుంచి వచ్చే మొదటి సినిమాను కూడా లోకేష్ రీసెంట్‌గా ప్రకటించేశాడు. ఫైట్ క్లబ్ అంటూ ఈ సినిమా రానుండగా.. ఊరియాడి ఫేం విజయ్ కుమార్ హీరోగా నటిస్తున్నాడు. ఇక ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుండగా.. తాజాగా ఈ మూవీ నుంచి చిత్రబృందం మరో సాలిడ్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ మూవీకి సంబంధించి టీజర్‌ను నేడు సాయంత్రం 6 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియాలో ప్రకటించారు. అబ్బాస్ ఏ రహ్మత్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి గోవింద్ వసంత సంగీతం అందిస్తున్నారు. 2023 డిసెంబర్‌లో థియేటర్లలో సందడి చేయనుందని మేకర్స్ ప్రకటించారు. అయితే ప్రస్తుతం లోకేశ్ బ్యానర్‌లో వస్తున్న ఈ మూవీ ఈ కథతోనే వస్తుందా లేదా వేరే స్టోరీనా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# కలెక్షన్లలో దూసుకుపోతున్న యానిమల్




రణ్‌బీర్ కపూర్ నటించిన యానిమల్ చిత్రం భారీ అంచనాల మధ్య శుక్రవారం విడుదలైంది. సినిమా నిడివి, వయొలెన్స్ ఎక్కువ ఉండడంతో ఓ వర్గం ప్రేక్షకుల నుంచి కాస్త మిశ్రమ స్పందన వచ్చినా కలెక్షన్ల పరంగా బాక్సాఫీస్ దగ్గర దుమ్ముదులిపేస్తోంది. అడ్వాన్స్ బుకింగ్స్‌తోనే సత్తా చూపిన ఈ చిత్రం ఫస్ట్ డే కలెక్షన్లలోనూ సత్తా చాటింది. ఢిల్లీలో 1318 షోలు పడగా 79 శాతం ఆక్యుపెన్సీతో నడిచింది. ఢిల్లీలో 1040 షోలు, హైదరాబాద్‌లో 316 షోలు 82 శాతం ఆక్యుపెన్సీ, తమిళంలో 88 షోలు 30 శాతం ఆక్యుపెన్సీతో తొలిరోజు ముగిసింది. దేశవ్యాప్తంగా హిందీలో 54.78 కోట్లు, దక్షిణాదిలో రూ.9.05 కోట్లు వసూళ్లు రాబట్టగా మొత్తంగా చూస్తే తొలి రోజు ఈ చిత్రం 63.80 కోట్లు వసూళ్లు రాబట్టినట్లు బాలీవుడ్ ఎనలిస్ట్ తరణ్ ఆదర్శ్ ట్వీట్ చేశారు. 'సెలవు రోజులు కాదు, ఫ్రాంఛైజ్ సినిమా కాదు, భారీ కామియో ఆర్టిస్ట్‌లు లేరు, అడల్ట్ సర్టిఫికెట్ చిత్రం, మూడు గంటలకుపైగా నిడివి, మరో సినిమాతో పోటీ అయినా మొదట రోజు కలెక్షన్లు అదరగొట్టింది. రణ్‌బీర్‌కి భారీ ఓపెనింగ్స్ చిత్రమిది' అని తరణ్ ఆదర్శ్ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ ఏడాది విడుదలైన భారీ చిత్రాల్లో ఫస్ట్ డే కలెక్షన్ల పరంగా టాప్ 5 చిత్రాలు తీసుకుంటే షారుక్‌ఖాన్ జవాన్ 65.50 కోట్లు, పఠాన్ రూ.57 కోట్లు, యానిమల్ 54.75 కోట్లు, కేజీఎఫ్ 53.95 కోట్లు, వార్ 51.30 కోట్లు వసూళ్లు రాబట్టాయి. తాజాగా విడుదల యానిమల్ చిత్రం మూడో స్థానంలో ఉంది.

# తెలుగు టైటాన్స్‌కు భారీ షాక్..

ప్రో కబడ్డీ 2023 ప్రారంభానికి ముందు తెలుగు టైటాన్స్‌కు పెద్ద దెబ్బ తగిలింది. యువ రైడర్ వినయ్ రెధూ మొత్తం సీజన్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో వేలంలో అమ్ముడవ్వని సందీప్ ధుల్ ను భర్తీ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ద్వారా తెలుగు టైటాన్స్ ఈ విషయాన్ని ప్రకటించింది. 'వినయ్ రెడ్డు ప్రాక్టీస్ సమయంలో గాయం కారణంగా 10వ సీజన్‌కు దూరమయ్యాడు. అతను త్వరగా కోలుకుంటాడని మేం ఆశిస్తున్నాం. అతని స్థానంలో డిఫెండర్ సందీప్ ధుల్‌ని జట్టులోకి తీసుకుంటాం' అని ప్రకటించారు. ప్రో కబడ్డీ 2023 కోసం వినయ్ రెధూని తెలుగు టైటాన్స్ కొనసాగించింది. పీకేఎల్ 9వ సీజన్‌లో 15 మ్యాచ్‌ల్లో 42 పాయింట్లు సాధించాడు. కాగా, ఈ సీజన్‌లో పవన్, వినయ్‌ల జోడీ మాయాజాలం చూస్తుందని భావించారు. అయితే, ప్రాక్టీస్‌లో మోకాలి గాయం కారణంగా వినయ్, తెలుగు టైటాన్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. అతని స్థానంలో జట్టులోకి వచ్చిన సందీప్ ధుల్ గత సీజన్‌లో దబాంగ్ ఢిల్లీ %ఖజ%లో భాగంగా ఉన్నాడు. వైస్ కెప్టెన్‌గా కూడా ఉన్నాడు. అయితే, రాబోయే సీజన్ కోసం విడుదల అయ్యాడు. కానీ, వేలంలో ఏ జట్టు అతన్ని కొనుగోలు చేయలేదు. అతను అమ్ముడుపోకపోవడం చాలా ఆశ్చర్యం కలిగించింది.

## తెలంగాణ మలి ఉద్యమంలో

# తొలి ఆత్మత్యాగి శ్రీకాంతచారి

### డిసెంబర్ 3...శ్రీకాంతచారి వర్ధంతి

**(రామ కిష్టయ్య సంగన భట్ల)**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుంది. శ్రీకాంతచారి (ఆగష్టు 15, 1986 – డిసెంబర్ 3, 2009) మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమర వీరుడు. నల్గొండ జిల్లా మోత్కూరు మండలం పొడిచేడు గ్రామానికి చెందిన కాసోజు వెంకటచారి, శంకరమ్మ దంపతుల పెద్ద కుమారుడుగా సాధారణ కుటుంబంలో 1986 సంవత్సరంలో స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు15) రోజున జన్మించాడు శ్రీకాంతచారి. తండ్రి వెంకటచారి వ్యవసాయంతో పాటు వృత్తి పనులు చేస్తుంటాడు. రవీంద్రాచారి అనే తమ్ముడు ఉన్నాడు. శ్రీకాంతచారి ఆడుతూ పాడుతూ చలాకీగా ఉండేవాడు. సమాజసేవలో ముందుండే వాడు. ఎవరు సాయం కోరినా కాదనేవాడు కాదు. తాను దాచుకున్న డబ్బును పేదలు, స్నేహితుల కోసం ఖర్చు చేసేవాడు. స్థానికంగానే ప్రాథమిక విద్యను పూర్తిచేసిన శ్రీకాంత్ మోత్కూరు, నకిరేకల్ గ్రామాల్లో అభ్యసించాడు. ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్లిన శ్రీకాంత చారి తొలుత బీజేపీ లో ఆ తరువాత టీఆర్ఎస్ లో క్రీయాశీలక కార్యకర్తగా, విద్యార్థి నాయకుడిగా చురుకైన పాత్రను పోషించాడు. తెలంగాణ ఉద్యమ కార్యక్రమాలను ముందుండి నడిపేవాడు. సెలవుల్లో ఇంటికి వెళ్లినా.. తెలంగాణ ధ్యాసే. తెలంగాణ ఉద్యమ సంబంధిత పాటలు పాడుతూ తెలంగాణ నినాదాలు చేస్తూ కవితలు రాస్తూ ఉండేవాడు. తెలంగాణ అతడి ఊతపదమైంది. ఈ క్రమంలో తెలంగాణ కోసం టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేపట్టిన అమరణదీక్ష శ్రీకాంత్‌లో ఉద్యమావేశాన్ని నింపింది. తెలంగాణ ఉద్యమ కారులపై ప్రభుత్వం దమన కాండ, అరెస్టులను చూసి శ్రీకాంత్ తట్టు కోలేక పోయాడు. ఆ ఉద్వేగంతో, కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో తన ఆత్మ త్యాగం తర్వాతైనా మొండి ప్రభుత్వంలో చలనం తీసుకు రావాలని కోరుతూ ఆత్మాహుతికి యత్నించాడు. 2009 నవంబరు 29న హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చౌరస్తాలో కేసీఆర్ అరెస్టుకు నిరసనగా జరిగిన ధర్నాలో ఒంటిమీద పెట్రోల్ పోసుకుని నిప్పంటించు కున్నాడు.

ఉద్యమ జ్వాలను రగిల్చి అగ్నికి ఆహుతి అవుతూ జై తెలంగాణ అంటూ నినదించాడు. నీవైనా న్యాయం చేయమంటూ అంబేద్కర్ విగ్రహాన్ని వేడుకున్నాడు. కాలిన గాయాలతో కామినేని, యశోద, ఉస్మానియాతో పాటు చివరకు అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ డిసెంబర్ 3, 2009 న రాత్రి 10.30 నిమిషాలకు తుదిశ్వాస విడిచాడు. ఐదు రోజుల పాటు మత్యువుతో పోరాడుతూ కూడా తెలంగాణ స్మరణ చేశాడు. బతికితే తెలంగాణ కోసం మళ్లీ చావడానికైనా సిద్ధమన్నాడు. ఎగిసే మంటల్లో బూడిదవుతుంటే టీవీల్లో చూసిన నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెలు రగిలాయి. ప్రతి ఒక్కరూ ఉద్యమానికి ఉద్యుక్తులయ్యేలా శ్రీకాంతచారి ఉద్యమజ్వాల రగిలించాడు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసి అమరుడైన శ్రీకాంతచారి తెలంగాణ ప్రజలందరి గుండెల్లో త్యాగానికి ప్రతి రూపంగా శాశ్వతంగా నిలిచిపోయాడు.

# ఐపీఎల్ వేలంలో 1166 మంది ప్లేయర్లు




ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా ప్రేక్షకులను అలరించేందుకు ఐపీఎల్ సీజన్ రెడీ అవుతుంది. అయితే, ఇప్పటికే ప్లేయర్ల ట్రేడింగ్?తో ఐపీఎల్ పండుగకు అంతా సిద్ధం అవ్వగా.. మరి కొద్ది రోజుల్లో మిని వేలం స్టార్ట్ కానుంది. డిసెంబర్ 19న దుబాయ్ లో ఈ మినీ వేలం జరగనుంది. సుమారు పది ఫ్రాంఛైజీలు ఈ మినీ వేలంలో పాల్గొననున్నాయి. 1166 మంది ఆటగాళ్లు తమ పేర్లను ఆ లిస్ట్?లో నమోదు చేసుకున్నారు. వారిలో 830 మంది భారతీయ క్రికెటర్లు ఉండగా.. 212 మంది క్యాప్డ్, 909 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు ఉన్నారు. ఇక, 30 మంది విదేశీ ప్లేయర్లు సైతం ఉండనున్నారు. అయితే, మరోవైపు ఈ లిస్ట్?లో మరింత మంది ఆటగాళ్లను చేర్చడంపై 10 ఫ్రాంఛైజీలను స్పందించాల్సిందిగా బీసీసీఐ కోరింది. ఇక, వన్డే వరల్డ్ కప్ లో పరుగుల వరద పారించిన ట్రావిస్ హెడ్, రచిన్ రవీంద్ర, మిచెల్ మార్ష్, ప్యాట్ కమిన్స్? ఈ వేలం కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇక 77 మంది ఆటగాళ్ల కోసం ఫ్రాంఛైజీలు ఈ సారి ఏకంగా 262.95 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసే అవకాశం ఉంది. ఇక, రచిన్ రవీంద్ర.. తన కనీస ధరను 50 లక్షల రూపాయలుగా నిర్ణయించగా.. దీని కన్నా 20 రెట్లు అధిక మొత్తానికి అతడు అమ్ముడుపోయే ఛాన్స్ ఉందని క్రీడా విశ్లేషకులు తెలియజేస్తున్నారు. అలాగే, ఆఫ్ఘనిస్థాన్ ప్లేయర్ అజ్మతుల్లా ఒమర్‌జాయ్ కు మంచి డిమాండ్ వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఇక, ఆస్ట్రేలియా వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన ప్యాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్, మిచెల్ స్టార్క్‌లకు 2 కోట్ల రూపాయల కనీస ధరను నిర్ణయించారు. అయితే, గతంలో జరిగిన మినీ వేలంలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సామ్ కరన్ రికార్డు స్థాయిలో ధర పలికాడు.. టీ20 వరల్డ్ కప్‌లో అలరించిన అతడ్ని పంజాబ్ కింగ్స్ ఏకంగా 18.50 కోట్ల రూపాయలకు సొంతం చేసుకుంది. ఐపీఎల్ చరిత్రలో ఒక ప్లేయర్‌కు అంత ధర పెట్టి కొనడం కూడా ఓ రికార్డే.

# టీ20 నాలుగో మ్యాచ్‌లో టీమిండియా సరికొత్త రికార్డు




రాయ్‌పూర్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 నాలుగో మ్యాచ్‌లో టీమిండియా అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. టీమిండియా ప్లేయర్లు సమష్టిగా రాణించడంతో.. ఆస్ట్రేలియాను 20 పరుగుల తేడాతో ఓడించింది యంగిస్థాన్. మరో మ్యాచ్ ఉండగానే.. 3–1 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 174 పరుగులు చేసింది. జితేశ్ శర్మ 46, యశస్వీ జైస్వాల్ 37, రుతురాజ్ గైక్వాడ్ 32 పరుగులతో రాణించారు. అయితే.. తిలక్ వర్మ ప్లేస్‌లో టీమ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కేవలం 8పరుగులు మాత్రమే చేసాడు. వన్డే ప్రపంచకప్ ఫైనల్లో చెత్త బ్యాటింగ్‌తో టీమిండియా ఓటమికి కారణమైన శ్రేయస్ అయ్యర్.. రెస్ట్ తర్వాత బరిలోకి దిగిన తొలి మ్యాచ్‌లోనూ తడబడ్డాడు. రింకూ సింగ్ చెలరేగి 29 బంతుల్లో 46 పరుగులు చేయడంతో.. టీమిండియా 174 పరుగులు చేసింది. 175 పరుగుల టార్గెట్‌తో బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు అదిరిపోయే ఆరంభం దక్కింది. ట్రావిస్ హెడ్ 16 బంతుల్లోనే 31 పరుగులతో చెలరేగిపోయాడు. దీంతో.. 3 ఓవర్లలోనే 40 పరుగులు చేసింది. పరిస్థితి ముందే ఊహించిన టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. రవి బిష్ణోయ్‌ను రంగంలోకి దింపాడు. సూర్యకుమార్ యాదవ్ ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. జోష్ ఫిలిప్పీ బిష్ణోయ్ క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ వెంటనే.. ట్రావిస్ హెడ్‌ను అక్షర్ పటేల్ క్యాచ్ ఔట్ చేశాడు. దాంతో పవర్ ప్లేలో ఆసీస్ 2 వికెట్లకు 52 పరుగులు చేసింది. ఆ వెంటనే ఆరోన్ హార్డీ, బెన్ మెక్‌డెర్మోట్‌ను అక్షర్ పటేల్ క్లీన్ బౌల్డ్ చేసి కోలుకోలేని దెబ్బకొట్టాడు. టీమ్ డేవిడ్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేసినా.. దీపక్ చాహర్ వరుస ఓవర్లలో అతనితో పాటు మాథ్యూ షార్ట్‌ను పెవిలియన్‌కు పంపించాడు. చివర్లో మాథ్యూ వేడ్ భారీ షాట్లతో విరుచుకుపడ్డా.. మరో ఎండ్‌నుంచి సపోర్ట్ లేకపోవడంతో.. ఆస్ట్రేలియా ఓడిపోయింది. తొలి రెండు టి20ల్లో నెగ్గిన భారత్.. మూడో టి20లో ఓడింది. రాయ్ పూర్ వేదికగా జరిగిన నాలుగో టి20లో భారత్ 20 పరుగుల తేడాతో విజయాన్ని సాధించింది. దీంతో.. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 3–1తో సొంతం చేసుకుంది టీమిండియా. ఈ విజయంతో పొట్టి క్రికెట్‌ఫార్మాట్‌లో టీమిండియా సరికొత్త రికార్డు సృష్టించింది..

# చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్

**న్యూజిలాండ్‌పై ఘన విజయం**

ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో పర్యటనలో ఉన్న న్యూజిలాండ్ ఆతిథ్య జట్టుతో 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతోంది. ఇరు జట్ల మధ్య జరిగిన తొలి టెస్టులో బంగ్లాదేశ్ జట్టు 150 పరుగుల తేడాతో కివీస్‌ను ఓడించి చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది. దీంతో పాటు సిరీస్‌లో 1–0 ఆధిక్యం సాధించిన బంగ్లాదేశ్ జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ స్టాండింగ్స్‌లో కూడా భారీ లాభాన్ని అందుకుంది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 310 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన కివీస్ 317 పరుగులకు ఆలౌట్ అయి 7 పరుగుల ఆధిక్యాన్ని కొనసాగించింది. బంగ్లాదేశ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో ఇచ్చిన 332 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేకపోయిన కివీస్ 181 పరుగులకే ఆలౌటైంది. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో ఓడిపోని రికార్డు సృష్టించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో, ఓపెనర్ మహ్మదుల్ హసన్ జాయ్ 86 పరుగుల ఇన్నింగ్స్ మినహా, జట్టుకు మరెవరూ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. దీంతో ఆ జట్టు తన తొలి ఇన్నింగ్స్‌ను 310 పరుగులకు ముగించింది. న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో గ్లెన్ ఫిలిప్స్ 4 వికెట్లు తీయగా, కైల్ జేమ్సన్, అజాజ్ పటేల్ చెరో 2 వికెట్లు తీశారు. తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్ కూడా పెద్దగా ఆధిక్యం సాధించలేకపోయింది. జట్టు మొత్తం 317 పరుగులకు ఆలౌటైంది. కేవలం 7 పరుగుల ఆధిక్యాన్ని కొనసాగించింది. కేన్ విలియమ్సన్ జట్టు 104 పరుగులతో సెంచరీ ఇన్నింగ్స్ ఆడగా, డెరెల్ మిచెల్, గ్లెన్ పిలిఫ్స్ వరుసగా 41, 42 పరుగులు చేశారు. బంగ్లాదేశ్ తరపున తైజుల్ ఇస్లాం 39 ఓవర్లు వేసి 109 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టగా, మోమినుల్ హక్ 3 వికెట్లు తీశాడు. 7 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ టీంకు.. కెప్టెన్ నజ్ముల్ హెుస్సేన్ శాంటో 105 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. వీరితో పాటు మోమినుల్ హక్ 67 పరుగులు చేయగా, మెహెంది హసన్ 50 పరుగులతో అజేయ ఇన్నింగ్స్ ఆడి జట్టు స్కోరును 300 దాటించారు. చివరగా, బంగ్లాదేశ్ జట్టు 338 పరుగులకు ఆలౌటైంది. న్యూజిలాండ్‌కు 332 పరుగుల లక్ష్యాన్ని అందించింది. ఈ ఇన్నింగ్స్‌లో స్పిన్నర్ అజాజ్ పటేల్ కివీస్ జట్టులో అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు. 332 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ తొలి ఓవర్ లోనే టామ్ లాథమ్ వికెట్ కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ తర్వాత కివీస్ జట్టులో సగం మంది కేవలం 60 పరుగులకే పెవిలియన్ చేరారు. తద్వారా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి బంగ్లాదేశ్ ఈ టెస్టులో విజయం సాధించడం ఖాయమైంది. బంగ్లాదేశ్ తరపున తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన తైజుల్ ఇస్లాం.. రెండో ఇన్నింగ్స్‌లోనూ తన దాడిని కొనసాగించి రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు పడగొట్టాడు. తద్వారా ఐదో రోజు తొలి సెషన్‌లోనే న్యూజిలాండ్ 10వ వికెట్ పడింది. కివీస్‌పై 150 పరుగుల తేడాతో విజయం సాధించిన బంగ్లాదేశ్‌కు టెస్టు ఫార్మాట్‌లో ఇదే తొలి విజయం. ఈ మ్యాచ్‌తో కలిపి ఇప్పటి వరకు ఇరు జట్ల మధ్య 11 టెస్టు మ్యాచ్‌లు జరిగాయి. అంతకుముందు 10 టెస్టులాడిన న్యూజిలాండ్ జట్టు 8 మ్యాచ్‌లు గెలిచింది. మిగతా 2 టెస్టు మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. తద్వారా నజ్ముల్ హుస్సేన్ శాంటో నాయకత్వంలో బంగ్లాదేశ్ జట్టు న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించి చరిత్ర సృష్టించింది.

జట్లు:

బంగ్లాదేశ్ (ప్లేయింగ్): మహ్మదుల్ హసన్ జాయ్, జకీర్ హసన్, నజ్ముల్ హెుస్సేన్ శాంటో(కెప్టెన్), మోమినుల్ హక్, ముష్ఫికర్ రహీమ్, షాహదత్ హెుస్సేన్, నూరుల్ హసన్(కీపర్), మెహిదీ హసన్ మిరాజ్, నయీమ్ హసన్, తైజుల్ ఇస్లాం, షోరీఫుల్ ఇస్లాం

న్యూజిలాండ్ (ప్లేయింగ్): డెవాన్ కాన్వే, టామ్ లాథమ్, కేన్ విలియమ్సన్, హెన్రీ నికోల్స్, డారిల్ మిచెల్, టామ్ బ్లండెల్(కీపర్), గ్లెన్ ఫిలిప్స్, కైల్ జామీసన్, ఇష్ సోధి, టిమ్ సౌతీ(కెప్టెన్), అజాజ్ పటేల్.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com